# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 57 గురువారం 27-02-2025 | పేజీలు : 12 | వెల-6


# తవ్వేకొద్దీ అక్రమాలు..!

**జగనన్న ఇళ్ల నిర్మాణంలో ఇష్టారాజ్యం**

**ఇనుము, సిమెంట్ అక్రమ తరలింపు**

**తాజాగా వెలుగులోకి వచ్చిన ఓ ఇంజనీరు బాగోతం..**

**కలెక్టర్ వద్దకు చేరిన ఫైల్**



వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇళ్ల నిర్మాణంలో జరిగిన అక్రమాలు తవ్వేకొద్దీ బయటకు వస్తూనే ఉన్నాయి. ఈ పథకం పేదలకు పెద్దగా ఉపయోగపడకపోయినా హౌసింగ్ ఇంజనీర్లకు మాత్రం జేబులు నింపింది. లబ్ధిదారుల ఎంపిక మొదలు నిర్మాణం, నిధుల చెల్లింపు, మెటీరియల్ సరఫరా వరకు అక్రమాల పుట్టగా మారింది. జిల్లాలోనే అత్యధికంగా మంజూరైన రాప్తాడు నియోజకవర్గంలో అక్రమాలు భారీగా జరిగాయి. రాప్తాడుకు 8,894 ఇళ్లు మంజూరు చేశారు. వీటిలో రూ.3కోట్ల వరకు నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు విజిలెన్స్ అధికారులు తేల్చారు. ఓ ఇంజనీరు ఇనుము, సిమెంటు అక్రమంగా విక్రయించి రూ.20లక్షలు స్వాహా చేయడంపై తాజాగా విచారణ చేపట్టారు. విచారణ నివేదికను కలెక్టర్‌కు పంపారు. అప్పట్లో రాప్తాడులో పనిచేసిన ఇంజనీరు ప్రస్తుతం అనంతపురానికి దగ్గరలో ఉన్న మరో నియోజకవర్గానికి బదిలీలపై వెళ్లారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇంజనీరుపై వేటు వేస్తారా లేక రికవరీ చేసి మందలించి వదిలేస్తారా అనేది ఆ శాఖలో తీవ్ర చర్చనీయాంశంగా

# నీటి లెక్క తేలింది!



**తెలంగాణకు 63 టీఎంసీలు.. ఏపీకి 55**

**కృషా? జలాలపై 2 రాష్ట్రాల సీఈల ఏకాభిప్రాయం**

**మే, జూన్ నెలల్లో నీటి అవసరాలపై నివేదిక**

**నేడు కృషా? బోర్డు సమావేశంలో తుది నిర?యం**

**గత రెండ్రోజులుగా హైడ్రామా**

# నేటితో ముగియనున్న కుంభమేళా..



**శివరాత్రి పర్వదినం రోజున ముగియనున్న కుంభమేళా**

**ప్రయాగ్ రాజ్ నుండి 4,500 బస్సులు, వందలాది ప్రత్యేక రైళ్లు ఏర్పాటు**

**ఇప్పటి వరకు 64 కోట్ల మంది భక్తుల పుణ్యస్నానాలు**

ప్రయాగ్‌రాజ్ కుంభమేళా ఈరోజుతో ముగియనుంది. ఈరోజు ముగింపునకు తోడు శివరాత్రి కావడంతో భక్తులు భారీగా తరలి వచ్చి, గంగలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ సహా పొరుగు రాష్ట్రాల్లో రైల్వే స్టేషన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. కుంభమేళా ముగియనున్న నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నుండి 4,500 బస్సులు, 350 ప్రత్యేక రైళ్లు దేశంలోని వివిధ ప్రాంతాలకు ఏర్పాటు చేశారు. శివరాత్రి పర్వదినం కావడంతో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గోరఖ్‌నాథ్ కంట్రోల్ రూం నుండి అధికారులతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. కుంభమేళాకు 64 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు ఉత్తర ప్రదేశ్ వెల్లడించింది. ఈ ఒక్కరోజు ఉదయం 11 గంటల వరకు 90 లక్షల మంది పుణ్యస్నానమాచరించినట్లు తెలిపింది.

# పెద్దల పోరులో గెలుపెవరిదో?

**సార్వత్రిక ఎన్నికల అనంతరం తొలి సమరం**

**ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న కూటమి**

**పట్టభద్రుల స్థానాల్లో టీడీపీ పోటీ.. టీచర్ సీటులో ఏపీటీఎఫ్‌కు మద్దతు**

**కృషా?-గుంటూరు, ఉమ్మడి గోదావరిలో ద్విముఖ పోటీ**

**ఉత్తరాంధ్రలో త్రిముఖ పోరు.. ఎన్నికల్లో పోటీకి వైసీపీ దూరం..**

**కానీ పీడీఎఫ్ అభ్యర్థులకు లోపాయకారీ మద్దతు?**




సార్వత్రిక ఎన్నికల అనంతరం తొలిసారి జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల సమరంలో గెలుపెవరిదన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. ఉమ్మడి క ృషా?-గుంటూరు, ఉమ్మడి ఉభయగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలతోపాటు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి గురువారం పోలింగ్ జరుగనుంది. రెండు పట్టభద్రుల స్థానాలకు పాలక టీడీపీ కూటమి తరఫున తెలుగుదేశం అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి కూటమి అభ్యర్థులను నిలుపలేదు. ఇక్కడ ఏపీటీఎఫ్ తరఫున బరిలో ఉన్న సిటింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మకు మద్దతు ప్రకటించింది. వైసీపీ ఈ ఎన్నికలకు దూరంగా ఉంది. బహిరంగంగానూ ఎవరికీ మద్దతు ప్రకటించలేదు. అయితే పట్టభద్రుల స్థానాల్లో మాత్రం లోపాయకారీగా ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫోరం(పీడీఎఫ)కు సహకరిస్తోంది. ఇక్కడ పీడీఎఫ్ అభ్యర్థులు గెలిస్తే.. ఆ విజయాన్ని తమ ఖాతాలో వేసుకోవాలని.. ఓడిపోతే మాత్రం తామెవరికీ మద్దతివ్వలేదని చెప్పాలన్నది ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. సార్వత్రిక ఎన్నిక ల అనంతరం జరుగుతున్న తొలి ఎన్నికలు కావడంతో అధికార కూటమి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని వ్యూహాత్మకంగా పనిచేస్తోంది.



# డ్రగ్స్ కేసు బయటికి తీస్తం

**కేదార్ మృతిపై అనుమానాలున్నయ్**

**సినీ నిర్మాత కేదార్.. కేటీఆర్ బిజినెస్ పార్ట్‌నర్స్**

**దుబాయ్‌లో ఉన్న ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరు?**




**ఇటీవలే 3 అనుమానాస్పద మరణాలు**

**వీటిపై కేటీఆర్ ఎందుకు విచారణ కోరడం లేదు**

**బీజేపీ గెలుపుకోసం బీఆర్ఎస్ పనిచేస్తోంది**

**సీబీఐని అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్‌ను విలీనం చేసుకునే ప్రయత్నంలో బీజేపీ**

**ఐదు ప్రాజెక్టుల కోసం ప్రధానికి విన్నవించాను**

**అవి తెస్తే కిషన్ రెడ్డి, బండి కి సన్మానం చేస్తాం**

**ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిట్ చాట్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ సెలగంశెట్టి మృతిపై అనుమానాలున్నాయని, దుబాయ్ లో ఉన్న ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరో తేలాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మృతిపై కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కేదార్ మరణంతో లింకు ఉన్న డ్రగ్స్ కేసును బయటికి తీసి విచారణ చేస్తామని సీఎం చెప్పారు. త్వరలోనే కేదార్ మృతదేహం ఇండియాకు రానుందని అన్నారు. ఇవాళ ఢిల్లీలో మీడియాతో సీఎం చిట్ చాట్ చేశారు.

# ఈ విషయంలో స్టాలిన్ కు నా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నా: కేటీఆర్

దక్షిణాది రాష్ట్రాల మెడపై డీలిమిటేషన్ కత్తి వేలాడుతోందన్న స్టాలిన్

అదే జరిగితే దక్షిణాది రాష్ట్రాల్లో 100 వరకు లోక్ సభ సీట్లు తగ్గిపోతాయని వెల్లడి

కేంద్రం వైఖరి సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమన్న కేటీఆర్ స్టాలిన్ వాదనలతో పూర్తిగా ఏకీభవిస్తున్నామంటూ ట్వీట్



# రేపే ఎమ్మెల్సీ పోలింగ్

**24 జిల్లాల్లో ఎన్నికల సందడి**

470 టీచర్స్, 499 గ్రాడ్యుయేట్స్ పోలింగ్ కేంద్రాలు

02

బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు

తరలిన ఎన్నికల సిబ్బంది




కరీంనగర్‌లో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి

# పులివెందులలో రాజారెడ్డి కంటి ఆసుపత్రి ప్రారంభించిన జగన్

**ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ సహకారంతో కంటి ఆసుపత్రి విస్తరణ**

**ఆసుపత్రి ప్రారంభించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తానన్న జగన్**

**ఆసుపత్రిలో కంటి పరీక్షలు చేయించుకున్న జగన్**

**జగన్ కు ఎలాంటి కంటి సమస్యలు లేవన్న డాక్టర్**


**వివరాలు 2లో**


వైసీపీ అధినేత జగన్ నేడు సొంత నియోజవకర్గం పులివెందులలో పర్యటించారు. పులివెందులలో ఎల్వీ ప్రసాద్-వైఎస్ రాజారెడ్డి కంటి ఆసుపత్రిని ప్రారంభించారు. ఆసుపత్రి ప్రారంభించిన సందరరేగా జగన్ కూడా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఆయనకు కంటి సంబంధ సమస్యలేవీ లేవు డాక్టర్ నిర్ధారించారు. కాగా, పులివెందులలో ఇప్పటికే సేవలు అందిస్తున్న ఈ కంటి ఆసుపత్రిని మరింత విస్తరించారు. ఈ ఆసుపత్రి విస్తరణకు అవసరమైన స్థలాన్ని వైఎస్ రాజారెడ్డి ఫౌండేషన్ కేటాయించింది. అంతేగాకుండా, రూ.10 కోట్ల నిధులను కూడా సమకూర్చింది. దాంతో ఇక్కడ కంప్యూటరైజ్డ్ కంటి పరీక్షల యంత్రం, 25 వార్డులను ఏర్పాటు చేశారు. రోజుకు 5 వేల కంటి ఆపరేషన్లు నిర్వహించేలా ఈ ఆసుపత్రిని అభివ ృద్ధి చేశారు.



# తవ్వేకొద్దీ అక్రమాలు..!



**వెలుగులోకి ఇంజనీరు బాగోతం** అనంతపురానికి అతి సమీపంలో ఉన్న నియోజకవర్గంలో ఇనచార్జి డీఈగా పనిచేస్తున్న ఓ ఇంజనీరు చేసిన బాగోతం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఆ ఇంజనీరు పనిచేసిన స్థానంలో ఇప్పటికే విజిలెన్స విచారణ ఎదుర్కొని బదిలీ వేటు పడింది. ఈ క్రమంలో మరో అవినీతి ఘటన వెలుగుచూసింది. ఇదే విషయంపై అంతర్గతంగా విచారణ చేసి విచారణ అధికారి కలెక్టర్ వద్దకు ఫైల్ చేర్చారు. ఇనుము, సిమెంట్ సుమారు రూ.20లక్షల వరకు విక్రయించుకుని సొమ్ము చేసుకున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. గతంలో కూడా ఆ ఇంజనీరు రూ.50 లక్షలకు పైగా నిధులు స్వాహా చేసిన వ్యవహారాన్ని విజిలెన్స విచారణలో తేల్చినట్లు చెబుతున్నారు. ఇప్పటికే విజిలెన్స విచారణ జరిగి 24 మంది ఇంజనీర్లపై సస్పెన్షన వేటు పడింది **రాప్తాడులోనే అధికంగా అక్రమాలు** జగనన్న కాలనీల అక్రమాల్లో అత్యధికంగా రాప్తాడులోనే వెలుగుచూశాయి. దీనిపై ప్రస్తుత ఎమ్మెల్యే కూడా ఏపీ రాష్ట్ర గృహనిర్మాణ శాఖ అధికారులకు ఆధారాలతో ఫిర్యాదు చేశారు. స్పందించిన హౌసింగ్ అధికారులు మరోసారి విజిలెన్స విచారణ చేపట్టాలని సూచించినట్లు సమాచారం. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే సేవలో మునిగితేలిన హౌసింగ్ ఇంజనీర్లు చేసిన అక్రమాలు అన్నీఇన్నీ కావంటున్నారు ఆశాఖలో ఉద్యోగులు. రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ పరిధిలోని నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద జరిగిన అక్రమాలపై కొందరు ఉద్యోగులపై ఇప్పటికే చర్యలు తీసుకున్నారు. సుమారు రూ.3కోట్ల వరకు అక్రమంగా బిల్లులు చేసినట్లు ఇంతకు ముందే విజిలెన్స విచారణలో గుర్తించారు. అవే అక్రమాలపై మరోసారి విజిలెన్స విచారణ చేస్తే మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశం లేకపోలేదు. **ఫిర్యాదులపై విచారణ చేయిస్తాం** జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణంలో వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేయిస్తాం. గతంలోనే విజిలెన్స విచారణ జరిగింది.

తాజాగా చేసిన విచారణ నివేదికను కలెక్టర్‌కు పంపాం. సిమెంటు, ఇనుము విక్రయాలపై విచారణ చేయించాం. ప్రభుత్వం నుంచి వచ్చిన స్టాక్, లబ్ధిదారులకు పంపిణీ చేసిన స్టాక్‌కు తేడా వస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తాం.

## మంచి మాట

అవకాశాలు సూర్యకిరణాల వంటివి అందుకే వాటిని వీలయినంత త్వరగా దొరకబుచ్చుకోవాలి.. లిఆలస్యం చేస్తే వాటిని కోల్పోక తప్పదు

పి.వి.సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

# నీటి లెక్క తేలింది!

శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లో ఉన్న నీటి నిల్వలను మే, జూన్ వరకు ఎవరెవరు ఎంతెంత వాడుకోవాలో ఆంధ్ర, తెలంగాణ చీఫ్ ఇంజనీర్ల కమిటీ నిర్ధారించింది. పంటలు కాపాడుకోవడానికి, తాగునీటి అవసరాల కోసం తెలంగాణకు 63 టీఎంసీలు, ఏపీకి 55 టీఎంసీలు అవసరమని అంచనా వేసింది. ఈ వివరాలతో కృషా? నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి నివేదిక సమర్పించింది. బోర్డు గురువారం హైదరాబాద్ జలసౌధలో సమావేశమై ఈ నివేదిక ఆధారంగా రెండు రాష్ట్రాలకు కృషా? జలాలను ఏ మేర కేటాయించాలో ఖరారు చేయనుంది. వాస్తవానికి మంగళ, బుధవారాల్లో హైడ్రామా చోటుచేసుకుంది. ఈ నెల 24న జరిగిన సమావేశంలో రెండు రాష్ట్రాల తాగు, సాగు నీటి అవసరాల వాస్తవ అంచనాకు రెండు రాష్ట్రాల సీఈలతో బోర్డు కమిటీని వేసింది. అయితే మంగళవారమే వారు భేటీ అవ్వాల్సి ఉండగా.. తెలంగాణ సీఈ హాజరు కాలేదు. దీంతో బుధవారం సమావేశం జరిగింది. తెలంగాణ తరఫున నల్లగొండ చీఫ్ ఇంజనీర్ వి.అజయ్‌కుమార్, ఏపీ తరఫున ఒంగోలు చీఫ్ ఇంజనీర్ బి.శ్యామ్ ప్రసాద్ జలసౌధలో కలిసి.. ప్రస్తుత రబీలో సాగర్ నుంచి ఇరు రాష్ట్రాలకు అవసరమైన సాగునీటితో పాటు జూన్ నెల వరకు తాగునీటి అవసరాలకు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేశారు. కనిష‘ నిల్వ మట్టానికి ఎగువన శ్రీశైలంలో 36.51 టీఎంసీలు, సాగర్‌లో 30.57 టీఎంసీలు.. మొత్తం 67 టీఎంసీల లభ్యత ఉన్నట్లు తేల్చారు. శ్రీశైలం జలాశయం పరిధిలో ఏపీకి 10 టీఎంసీలు, తెలంగాణకు 13 టీఎంసీలు.. సాగర్ కింద ఏపీకి 45 టీఎంసీలు, తెలంగాణకు 50 టీఎంసీలు.. మొత్తంగా ఆంధ్రకు 55 టీఎంసీలు, తెలంగాణకు 63 టీఎంసీలు అవసరమని ఇరువురు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ మేరకు బోర్డుకు నివేదిక ఇచ్చారు. గురువారం జరిగే రెండో అత్యవసర సమావేశంలో కృషా? బోర్డు ఈ ప్రణాళిక ఆధారంగా రెండు రాష్ట్రాలకు నీటి కేటాయింపులపై నిర?యం తీసుకోనుంది.

%వాదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

**బోర్డుపై తెలంగాణ ఒత్తిడి..** మంగళవారంనాటి సమావేశానికి తెలంగాణ సీఈ హాజరుకాకపోవడంతో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జలసౌ?ధలో భేటీ అవ్వాలని ఏపీ, తెలంగాణ చీఫ్ ఇంజనీర్లు నిర?యించారు. ఈ నిర?యం తీసుకున్న వెంటనే.. బుధవారం సాయంత్రం 4 గంటలకు బోర్డు సమావేశం పెడదామని ఆంధ్ర ఇంజనీర్-ఇన్-చీఫ (ఈఎన్‌సీ) ఎం.వెంకటేశ్వరరావుకు అతుల్ జైన్ ప్రతిపాదించారు. అయితే సీఈల తుది నిర?యం ఏమిటో తెలుసుకోకుండా.. ఆదరాబాదరాగా ఎలా సమావేశమవుతామని వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. చీఫ్ ఇంజనీర్ల సమావేశం తర్వాతే దీనిపై చర్చించుకుంటామని తేల్చిచెప్పారు. ఆయన ఇదే విషయాన్ని తెలంగాణ ఈఎన్‌సీకి కూడా వివరించారు. బుధవారం చీఫ్ ఇంజనీర్లు సమావేశం కానున్నారని.. పైగా శివరాత్రి పర్వదినం అయినందున గురువారమే భేటీ అవుదామని వెంకటేశ్వరరావు కోరడంతో తెలంగాణ ఈఎన్‌సీ ఆమోదం తెలిపారు. బుధవారం సీఈల సమావేశం ముగియగానే.. వెంటనే బోర్డు సమావేశం పెట్టాలని తెలంగాణ కేఆర్ఎంబీని కోరింది. నీటి కేటాయింపులపై సత్వరం నిర?యం తీసుకోవాలని ఒత్తిడి పెంచింది. దీంతో హైదరాబాద్‌కు ప్రత్యక్షంగా రాలేకపోయినా.. వీడియో కానారేన్సు ద్వారా గానీ.. టెలికానారేన్సులో గానీ హాజరుకావాలని వెంకటేశ్వరరావును జైన్ కోరారు. శివరాత్రి సందరరేగా తాను కోవెలకు వచ్చానని.. గురువారం ప్రత్యక్షంగా హాజరవుతానని వెంకటేశ్వరరావు చెప్పారు. దీనికి జైన్ అంగీకరించారు. గురువారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ జలసౌధలోని కేఆర్ఎంబీ కార్యాలయంలో భేటీ కావాలని నిర?యించారు.

**అత్యవసర భేటీ అంటూ..** ఇంకోవైపు.. అత్యవసరంగా కలవాలంటూ జైన్‌తో తెలంగాణ నీటిపారుదల కార్యదర్శి రాహుల్ బొజ్జా భేటీ అయ్యారు. కృషా? జలాల్లో కేటాయింపుల కంటే ఎక్కువగా ఏపీ వాడేసిందని మరోసారి ఫిర్యాదు చేశారు. సాగర్‌లో అందుబాటులో ఉన్న జలాల్లో ఆ రాష్ట్రానికి వాటా రాదన్నారు. మే, జూన్ నెలల్లో సాగుకు, తాగునీటికి ఇండెంట్ పెట్టే హక్కు దానికి లేదని చెప్పారు. ఏపీ వాదనలు సరైనవే అయితే సమావేశానికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే పండుగ నాడు కూడా కేఆర్ఎంబీతో భేటీకి వచ్చామని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌కు నిజంగా రాష్ట్ర ప్రయోజనాలపై ఆసక్తి ఉంటే ఎందుకు ఆన్‌లైన్‌లో హాజరు కాలేదని ప్రశ్నించారు. కాగా.. గురువారం భేటీలో నీటి వాడకంపై వైఖరిని ఆంధ్ర మరోసారి స్పష్టం చేయనుంది. వరద నీటిని మాత్రమే వాడుకున్నామని గణాంకాలతో వెల్లడించేందుకు సమాయత్తమవుతోంది.

# పులివెందులలో రాజారెడ్డి కంటి ఆసుపత్రి ప్రారంభించిన జగన్

కాగా, ఎల్వీ ప్రసాద్-వైఎస్ రాజారెడ్డి ఐ సెంటర్ ప్రారంభోత్సవంపై జగన్ ట్వీట్ చేశారు. రాజారెడ్డి కంటి ఆసుపత్రిని ప్రారంభించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తానని తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ సహకారంతో ఈ ఆసుపత్రిని విస్తరించారని, ఇందులో అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయని జగన్ వివరించారు. ఈ సందరరేగా తన తండ్రి వైఎస్ స్మృతులు గుర్తుకొస్తున్నాయని, ఆయన కూడా పులివెందుల ఆసుపత్రిలో ప్రముఖ వైద్యుడిగా సేవలు అందించారని జగన్ పేర్కొన్నారు.

# రామప్పలో మహాశివరాత్రి కి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు




ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 పల్లె వెలుగు వెంకటాపూర్ మండలం పాలంపేట, రామప్ప దేవాలయంలో ఈరోజు నిర్వహించే మహాశివరాత్రి జాతర లో పాల్గొనడానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ట్రాఫిక్ మరియు క్యూ లైన్స్ వద్ద ఎటువంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా ఉండేందుకు ములుగు డి.ఎస్.పి ఆధ్వర్యంలో 300 మంది సిబ్బందితో కట్టుదిట్టమైన భారీ భద్రత బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగింది, భక్తులు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి దొంగతనాలు జరగకుండా ఉండేందుకు మఫ్టీలో సిసిఎస్ సిబ్బంది విధులు ఏర్పాటు చేసినాము. బందో బస్త్ వచ్చినటువంటి సిబ్బంది కి వారు నిర్వహించే విధులను గురించి, అలాగే ఆలయానికి వచ్చే భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని పోలీస్ సిబ్బందికి సూచించడం జరిగింది. ఈరోజు ఉదయం నుండి పటిష్టమైన పోలీస్ బందోబస్త్ రామప్పలో కొనసాగుతుంది అని, ఇప్పటివరకు భక్తుల దర్శనంలో మరియు ట్రాఫిక్ నియంత్రణ ప్రశాంతంగా కొనసాగుతుంది, భక్తులు ఏదైనా సమస్య ఏర్పడితే తమ దగ్గరలో ఉన్న పోలీస్ సిబ్బంది సహాయం తీసుకోవాలని వారికీ సూచించడం జరుగుతుంది

# శ్రీ లలిత సారి సెంటర్ ను ప్రారంభించిన మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



ములుగు న్యూస్ పల్లె వెలుగు ( ఫిబ్రవరి 26) బుధవారం ములుగు జిల్లా కేంద్రములోనీ ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా శ్రీ లలిత సారి సెంటర్ అండ్ క్లాత్ స్టోర్ ను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ %ఒ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్ గారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పెద్దల పోరులో గెలుపెవరిదో?

పట్టభద్రుల స్థానాల్లో తలపడుతున్న ఇద్దరు టీడీపీ అభ్యర్థుల అభ్యర్థుల గెలుపు కోసం మూడు పార్టీలకు చెందిన మంత్రులు, కూటమి ఎమ్మెల్యేలు కూడా తీవ్రంగా శ్రమిస్తున్నారు.

**కృషా?-గుంటూరులో ఇద్దరి నడుమే!** కృషా?-గుంటూరు పట్టభద్రుల స్థానంలో 25 మంది బరిలో ఉన్నా.. ప్రధాన పోటీ మాత్రం టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు నడుమే నెలకొంది. ఆలపాటి తెనాలి నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి మూడుసార్లు గెలుపొందారు. మంత్రిగా కూడా పనిచేశారు. రెండు జిల్లాల ప్రజలకు సుపరిచితుడు. లక్ష్మణరావు గతంలో మూడు సార్లు కృషా?-గుంటూరు ఉపాధ్యాయుల స్థానం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆలపాటి అభ్యర్థిత్వాన్ని టీడీపీ చాలా ముందుగానే ప్రకటించింది. దీంతో ఆయన ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లడానికి తగిన సమయం లభించింది. ఈ స్థానంలో సుమారు 3.47 లక్షల ఓటర్లు ఉండగా వారిలో 8 వేల మంది ఇతర ప్రాంతాల్లో ఉన్నారు. వారి ఓట్లు అభ్యర్థుల గెలుపులో కీలక పాత్ర పోషించనున్నాయి. వీరిని ఆకర్షించడంపై అభ్యర్థులిద్దరూ దృష్టి సారించారు. అధిక శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ యూనియన్ల మద్దతు కూడగట్టడంలో లక్ష్మణరావు ముందున్నారు.

**గోదావరిలో పేరాబత్తుల వర్సెస్ రాఘవులు** ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల స్థానంలో మొత్తం 35 మంది బరిలో ఉన్నారు. వీరిలో టీడీపీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, పీడీఎఫ్ అభ్యర్థి డీవీ రాఘవులే ప్రధానంగా పోటీపడుతున్నారు. ఇద్దరూ కొత్తగా బరిలోకి దిగుతుండడం గమనార్హం. ఇక్కడసుమారు 3.14 లక్షల మంది ఓటర్లు ఉండగా.. వీరిలో ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య 25 వేల వరకు ఉంది. పోలింగ్ రోజు వీరిని తీసుకొచ్చి ఓట్లు వేయించడంపై కూట మి పార్టీలు దృష్టి సారించాయి.

**ఉత్తరాంధ్రలో రఘువర్మకు చాన్సు?** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 10 మంది అభ్యర్థులు పోటీబడుతున్నారు. ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొంది. ఏపీటీఎఫ్ నుంచి పాకలపాటి రఘువర్మ, పీఆర్‌టీయూ తరఫున గాదె శ్రీనివాసులునాయుడు, యూటీఎఫ్ నుంచి కోరెడ్ల విజయగౌరి బరిలో ఉన్నారు. రఘువర్మకు టీడీపీతోపాటు జనసేన, బీజేపీ కూడా మద్దతు ఇస్తున్నాయి. అయితే కొందరు బీజేపీ నాయకులు శ్రీనివాసులునాయుడికి మద్దతు ఇస్తున్నారు. వైసీపీ ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎవరికీ మద్దతు ప్రకటించలేదు. రఘువర్మకు గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. **కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి** పోలింగ్‌కు సిద్ధమవుతూనే మార్చి 3న జరిగే కౌంటింగ్‌కూ ఏర్పాట్లు చేసింది. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ఓట్ల లె క్కింపును సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలోను, కృషా?-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లను గుంటూరులోని ఆంధ్ర క్రైస్తవ కళాశాలలోనూ, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ విశాఖపట్నంలోని ఆంౖర?ధ యూనివర్శిటీలోనూ జరగనుంది.

# శివరాత్రి ఉత్సవాల సందర్భంగా కబడ్డీ పోటీలు

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య గారి సహకారంతో...**

**కబడ్డీ క్రీడాకారులకు ప్రథమ బహుమతి పదివేల రూపాయల ప్రైజ్ మని అందజేసిన ఏటూరునాగారం యువజన కాంగ్రెస్ నాయకులు...**



ములుగు జిల్లా బ్యూరో పల్లె వెలుగు (ఫిబ్రవరి 26) బుధవారం ఈ రోజున ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం పరిధిలో శివరాత్రి ఉత్సవాల సందరరేగా డివిజన్ స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించగా నేడు గెలుపొందిన ప్రథమ విజేత క్రీడాకారులకు పదివేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య గారి సహకారంతో ప్రైజ్ మనీని గెలుపొందిన క్రీడాకారులకు ఏటూరునాగారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దల నవీన్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి లక్కీ, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెద్దిరాజు కుమార్ గార్లు అందజేసినారు.

# ఈ విషయంలో స్టాలిన్ కు నా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నా: కేటీఆర్

జనాభా ప్రాతిపదికన పార్లమెంటు నియోజకవర్గాల పునర్ విభజన (డీలిమిటేషన్) జరిగితే, తమిళనాడులో 8 పార్లమెంట్ సీట్ల కోత తప్పదని, దీన్ని తాము వ్యతిరేకిస్తున్నామని ముఖ్యమంత్రి స్టాలిన్ కరాఖండీగా చెప్పారు. ఇది ఒక్క తమిళనాడుపైనే కాకుండా దక్షిణాది రాష్ట్రాలన్నింటిపైనా ప్రభావం చూపుతుందని, డీలిమిటేషన్ కారణంగా దక్షిణ భారతదేశంలో 100 వరకు లోక్ సభ సీట్లు తగ్గిపోయే ప్రమాదం ఉందని స్టాలిన్ వివరించారు. దక్షిణాది రాష్ట్రాలు ఎంతో మెరుగైన విధానాలతో విజయవంతంగా జనాభా నియంత్రణ చేశాయని, కానీ ఇప్పుడిలా డీలిమిటేషన్ కారణంగా నష్టపోయేందుకు సిద్ధంగా లేమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి నష్టదాయక విధానాలకు చోటివ్వరాదని, న్యాయబద్ధమైన, పారదర్శక, సమభావంతో కూడిన విధానం ఉండాలని స్టాలిన్ పేర్కొన్నారు. కాగా, స్టాలిన్ వ్యాఖ్యలపై తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. డీలిమిటేషన్ అంశంలో స్టాలిన్ కు తన సంపూర? మద్దతు ప్రకటిస్తున్నానని తెలిపారు. స్టాలిన్ వాదనతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని పేర్కొన్నారు. దేశానికి అవసరమైన సమయంలో జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు, ఇప్పుడిలా నష్టం చేకూరేలా వ్యవరించడం తగదని కేటీఆర్ స్పష్టం చేశారు. దేశాభివృద్ధిలో దక్షిణ భారతదేశ రాష్ట్రాలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని, ఈ విషయాన్ని విస్మరించి నియోజకవర్గాల పునర్ విభజన (డీలిమిటేషన్)ను అమలు చేయాలని కేంద్రం భావిస్తుండడం ప్రజాస్వామ్య వ్యతిరేకం, సమాఖ్య సూర్తికి విరుద్ధం అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఒకవేళ కేంద్రం డీలిమిటేషన్ కు పట్టుబడితే... కేంద్రానికి రాష్ట్రాల నుంచి వెళుతున్న ఆదాయం ఆధారంగా డీలిమిటేషన్ చేయాలని డిమాండ్ చేశారు. దేశాభివృద్ధిలో తెలంగాణ, ఇతర దక్షిణాది రాష్ట్రాల పాత్రను ఎవరూ తోసిపుచ్చలేరని స్పష్టం చేశారు.

భారతదేశ జనాభాలో తెలంగాణ జనాభా 2.8 శాతం కావొచ్చేమో కానీ, దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.2 శాతం కంటే ఎక్కువగా ఉందన్న విషయం మరువరాదని పేర్కొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము బిములుగు.

ములుగు జిల్లా . న్యూస్ .ఫిబ్రవరి 26 జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాలరావు ములుగు మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ జాకారంలో జరుగుతున్న జాతీయ నాణ్యత ప్రమాణాల వర్చువల్ అసెస్మెంట్ కార్యక్రమాన్ని సందర్శించినారు. జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ పొందడం వలన, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు తో పాటు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం యొక్క సదుపాయాలు మరియు మౌలిక వసతులు, మెరుగవుతాయని తెలిపారు.దాని ద్వారా ప్రజలకు నాణ్యత తో తో కూడిన వైద్య సేవలు అందుతాయని వైద్య సిబ్బందికి సూచించారు. జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ అసెస్మెంట్కు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో సమన్వయంతో పనిచేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా అసంక్రమక వ్యాధుల నియంత్రణాధికారి డాక్టర్ పవన్ కుమార్, జిల్లా తల్లి ఆరోగ్యము మరియు పోషణ కార్యక్రమం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసాద్ , డాక్టర్ నాగ అనేశ్, డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర? సంపత్ రావు డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్స్ సంజీవరావు, సాంబయ్య,డిపిఓ చిరంజీవి, డిస్టిక్ క్వాలిటీ మేనేజర్ శరత్, ఆర్ బి ఎస్ కే డాక్టర్స్ శ్రీలత, మల్లికార్జున్, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ జితేందర్ ,నవ్య , సూపర్వైజర్ దేవేందర్, దేవమ్మ, ఆరోగ్య కార్యకర్త తిరుమల సుజాత స్వర?లత, వెంకన్న, హరి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**పోలింగ్ సామాగ్రిని సరిగా చూసుకోండి.**

**6 రూట్స్ ద్వారా 9 పోలింగ్ కేంద్రాలకు చేరనున్న పోలింగ్ సామాగ్రి.**

**వాహనాల్లో సామగ్రి తో కేంద్రాలకు వెళ్లిన సిబ్బంది.**

**అన్ని కేంద్రాల్లో పటిష‘ భద్రత.**

ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26(పల్లె వెలుగు )

వరంగల్, ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం సందర్శించారు. కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఏ.పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి, వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డి.ఆర్.సి సెంటర్లో ఎన్నికల విధులు నిర్వహించడానికి వచ్చిన ఏపీవో , పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు, అధికారులు పోలింగ్ లో ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన బస్సులను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. కాగా, జిల్లాలో 09 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణల్లో బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందించామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగేలా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో పీ.ఓ, ఏపీ.ఓ, ఇద్దరు ఓపీఓలను నియమించామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి







**పాలకొల్లు చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 26, పల్లె వెలుగు** శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పంచారామాలలో ఒక్కటైన పాలకొల్లు శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారిని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు తోట అనిల్ కుమార్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గోత్రనామాలతో అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ బయట భక్తులు కొరకు ఏర్పాటు చేసిన పులిహార ప్రసాద వితరణను జిల్లా కలెక్టర్ చేతులమీదుగా భక్తులకు అందజేయడం జరిగింది. ఈ సందరరేలో తహసిల్దార్ దుర్గా కిషోర్, ఆలయం ఇ ఓ సిహెచ్ రంగారావు తదితరులుపున్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి వారి ఆలయంలో విశేష పూజలు..



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 26 పల్లె వెలుగు** పట్టణంలోని పవిత్ర వకుళా నది తీరంలో వెలసిన శ్రీశ్రీశ్రీ నంద్యాల పకీరప్ప తాతయ్య ఆలయ ఆవరణలో కొలువైన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందరరేగా విశేష పూజలు , రుద్రాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ప్యాపిలి శ్రీధర్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితులు విశేష పూజలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ అక్షింతల రఘునాధ శర్మ, అక్షింతల ప్రశాంత్ శర్మ, గడియారం మంజునాథ శర్మ తదితరులు పాల్గొని శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ పార్వతీ దేవి అమ్మవారి సన్నిధిలో అభిషేకం, అష్టోత్తర పూజలు, కుంకుమార్చన నవగ్రహ సమిధలతో హెూమం, పూరా?హుతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజలలో పాల్గొన్న భక్తులకు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు







## భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**పాచిపెంట చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 26 పల్లె వెలుగు** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పారమ్మకొండ, పాచిపెంట మండలంలో శ్రీ పారమ్మతల్లి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం శ్రీ పారమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా అపర శివుడి అనుగ్రహంతో ప్రజలందరి జీవితాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంత ృప్తికరంగా అందాలని, ప్రతీ ఇల్లు శోభాయమానంగా వెలుగొందాలని పారమ్మ తల్లిని వేడుకున్నారు. పారమ్మతల్లి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

పారమ్మ కొండ శివాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి గారు మౌనవ్రతం పాటించి శివార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివుని ఆరాధనలో భాగస్వాములయ్యారు.

## అంగరంగ వైభవంగా గ్రామోత్సవం

### – గవిమల్లేశ్వరునికీ విశేష అలంకరణ, పూజలు



**వేంపల్లె, ఫిబ్రవరి 26 పల్లె వెలుగు** స్థానిక పాపాగ్ని నది ఒడ్డున వెలసిన శ్రీదుర్గా గవిమల్లేశ్వరస్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ఛైర్మన్ రాఘవేంద్ర ప్రసాద్ వెల్లడించారు. మహాశివరాత్రి సందరరేగా బుధవారం గవిమల్లేశ్వరునికీ విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజామునే పోటెత్తారు. ఈ సందరరేగా ఛైర్మన్ మాట్లాడుతూ అర్చకుడు ప్రసాద్ శర్మ నేత ృత్వంలో ఉదయం 3 గంటల నుంచి పంచామ ృత అభిషేకం, అర్చన, మహా మంగళహారతి తదితర పూజాది కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆలయాన్ని ప్రత్యేక పూలమాలలతో సుందరంగా అలంకరించినట్లు తెలిపారు. అనంతరం పట్టణ పురవీధుల్లో తాళమేలాలతో వైభవంగా గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. అలాగే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామన్నారు.

# పశ్చిమగోదావరి జిల్లాలో పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 26, పల్లె వెలుగు** తూర్పు – పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి స్థానానికి ఎన్నిక నిర్వహించేందుకు పశ్చిమగోదావరి జిల్లాలో పోలింగ్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రెవెన్యూ అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికకు అవసరమైన పోలింగ్ ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 70,052 మంది పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించు కోనున్నారని తెలిపారు. వీరిలో 39,863 మంది పురుషులు కాగా, 30,187 మంది మహిళా ఓటర్లు, ఇద్దరు ట్రాన్స్ జెండర్స్ ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోని 20 మండలాల్లో మొత్తం 93 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో భీమవరం డివిజన్లో 29, నరసాపురం డివిజన్లో 33, తాడేపల్లిగూడెం డివిజన్లో 31 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్దా ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాలవద్ద సిసి కెమేరాల ద్వారా వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నామని, దీంతోపాటు పోలింగ్ ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేస్తారని తెలిపారు. ఫిబ్రవరి 27 గురువారం ఉదయం 8 గంటలు నుంచి సాయంత్రం 4 గంటలు వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఓటర్లు ప్రభుత్వం నిర్ధేశించిన 11 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకువెళ్లాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయడానికి మొత్తం 585 మంది పోలింగ్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. వీరిలో 117 మంది చొప్పున ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 234 మంది పోలింగ్ అధికారులు, 117 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక పిఓ, ఒక ఏపిఓ, ఇద్దరు అదనపు పోలింగ్ అధికారులు, ఒక సూక్ష్మ పరిశీలకులను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం ఆర్డిఓ కార్యాలయాలవద్ద డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నరసాపురం, భీమవరం డివిజన్లో 6 రూట్లు చొప్పున, తాడేపల్లిగూడెం డివిజన్లో 5 రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కో రూట్ పర్యవేక్షణకు ఒక రూట్ ఆఫీసర్, ఒక సెక్టార్ ఆఫీసర్ను నియమించినట్లు తెలిపారు. ఆర్డిఓ కార్యాలయాలవద్ద పోలింగ్ సిబ్బందికి బుధవారం ఉదయమే ఎన్నికల సామగ్రిని అందజేయడం జరిగిందని, బస్సుల ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది తరలివెళ్లరన్నారు. ఈ ప్రక్రియను ఎంఎల్సి ఎన్నికలకు ఏఆర్ఓగా వ్యవహరిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, ఆయా డివిజన్ల ఆర్డిఓలు పర్యవేక్షణలో పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బంది, పోలీస్ సిబ్బంది సమిష్టిగా క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## భక్తుల సేవల్లో ట్రిపుల్ ఐటీ వాలంటీర్లు

### – శుభ్రత, భద్రత, క్రమశిక్షణకు ప్రత్యేక చర్యలు




**వేంపల్లె, ఫిబ్రవరి 26 పల్లె వెలుగు :** మహాశివరాత్రి సందరరేగా ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యా వాలంటీర్లు భక్తులకు వివిధ సేవలు అందజేశారు. బుధవారం చక్రాయపేటలోని శ్రీవెంకటేశ్వర, వీరభద్ర స్వామి దేవస్థానంలో ట్రిపుల్ ఐటీ జాతీయ సేవా పథకం–15, 11 సంయుక్త ఆధ్వర్యంలో విద్యా వాలంటీర్లు విశేష సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ట్రాఫిక్, జన సముహ నియంత్రణ కోసం క ృషి చేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు తీసుకుని మార్గదర్శకత్వం అందించారు. ఆలయ పరిసరాల్లో శుభ్రత, బధ్రత, క్రమశిక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అలాగే రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వీరి సేవల పట్ల డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దీప్తి అభినందించారు. ప్రోగ్రాం అధికారులు సుబ్బారాయుడు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియ ప్రధానం.. ఎన్నికల సామాగ్రి అంతా సరిచూచుకోవాలి..



**ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి,26:పల్లె వెలుగు** ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియ ప్రధానమైనదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు.

బుధవారం స్థానిక గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంనకు సంబంధించి ఎన్నికల పోలింగ్ పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ మెటీరియల్ తీసుకున్న పోలింగ్ అధికారులను, సిబ్బందిని ఎన్నికల సామాగ్రి అంతా తీసుకున్నారా లేదా అని ఒక్కోక్క మెటీరియల్ ను అడిగి చూపించమని వాటిని పరిశీలించారు. చెక్ లిస్టు ప్రకారం ఎన్నికల సామాగ్రిని అంతా సరిచూచుకోవాలన్నారు. బ్యాలెట్ బాక్సుల పనితీరును పరిశీలించుకోవాలన్నారు. ఎన్నికల విధులకు నియమించిన సిబ్బంది అందరూ హాజరయ్యారాలేదా అని ఏలూరు ఆర్డివో అచ్యుత అంబరీష్ ను ఆరా తీసారు. ఎన్నికల విధులకు ఎవరైనా హాజరుకాకపోతే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బందికి ఎక్కడ డ్యూటీలు వేశాలో అడిగి తెలుసుకున్నారు. బ్యాలెట్ పేపర్లను క్షుణంగా పరిశీలించుకోవాలన్నారు. వాటిని ఏవిధంగా మడిచి బ్యాలెట్ బాక్సులో ఓటరు వేసే విషయంపై అవగాహన కల్పించారు. ఇప్పటికే ఈవిషయంపై శిక్షణ కూడా అందించడం జరిగిందన్నారు. పోలింగ్ నిర్వహించే తీరును పోలింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలకు చేరిన పిదప అక్కడ పోలింగ్ ఏర్పాట్లను చేసుకోవాలన్నారు. పోలింగ్ నిర్వహణలో ఏమైనా సందేహాలు ఉన్నాయా అని పోలింగ్ సిబ్బందిని అడిడి తెలుసుకున్నారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల నిర్వహణకు అందరూ సమర్ధవంతంగా పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ సిబ్బందికి సూచించారు. ప్రతి రూట్ కు ఒక సెక్టార్ ఆఫీసరు, ఒక జోనల్ ఆఫీసరు ఉంటారని వీరికి పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు ఆర్ టిసి బస్సులో పకడ్బందీగా పోలీస్ బంధోబస్తుతో పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారన్నారు. అదే విధంగా ఈ ఎన్నికలకు సంబంధించి జంగారెడ్డిగూడెం ఆర్డివో కార్యాలయంలో మరో డిస్టిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా క ృషా?–గుంటూరు పట్టభధ్రుల నియోజకవర్గానికి సంబంధించి నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిస్టిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ వెంట ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, తహాశీల్దారు శేషగిరి తదితరులు ఉన్నారు.



## ధ్యాన మందిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

**బనగానపల్లె ఫిబ్రవరి 26 పల్లె వెలుగు** యాగంటి ఉమామహేశ్వర స్వామి క్షేత్రం నందు నాలుగు కాళ్ళ మండపం వద్ద సదాశివ శ్రీ గురు దక్షిణామూర్తి అచల ఆశ్రమం వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ధ్యాన మందిరాన్ని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం ప్రారంభించారు ఆవుకు మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి..

**ఈనెల 27వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్..**
**ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు..**
**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 456 పోలింగ్ కేంద్రాలు..ఏలూరు జిల్లాలో 66 కేంద్రాలు..**
**ఓటుహక్కును వినియోగించుకోనున్న 3,14,984 మంది..**
**ఏలూరు జిల్లాలో 42,282 మంది..**
**ఓటర్ల సౌలభ్యం నిమిత్తం హెల్ప్ లైన్ ఫోన్ నెంబరు :1950..**
**టోల్ ఫ్రీ నెంబర్ 18002331077..**
**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**

ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి,26 పల్లె వెలుగు : ఈనెల 27వ తేదీన జరుగనున్న తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల పోలింగ్ కు ఏర్పాట్లను పూర్తిచేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. బుధవారం స్థానిక గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన అనంతరం పోలింగ్ ఏర్పాట్లను పాత్రికేయులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పట్టభద్రుల ఓటుహక్కు వినియోగించుకునేందుకు 456 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో మొత్తం 3,14,984 మంది పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారన్నారు. ఏలూరు జిల్లాకు సంబంధించి 42,282 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకునేందుకు 66 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. ఎన్నికల నిర్వహణకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 545 మంది ప్రెసైడింగ్ అధికారులు, 545 మంది అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులు, 1080 మంది ఇతర పోలింగ్ సిబ్బందిని, 544 మంది మైక్రోఅబ్జర్వర్ల తో కలిసి 2,714 మంది ఎన్నికల సిబ్బందిని నియమించారు. ఏలూరు జిల్లాకు సంబంధించి 80 మంది పివో, 80 ఎపివో, 160 మంది అధనపు ఎన్నికల సిబ్బంది, 80 అబ్జర్వర్లతో కలిసి 400 మంది సిబ్బందిని నియమించారు. ఏలూరు జిల్లాలో పోలీస్ ఫోర్సెస్ కు సంబంధించి 8 మంది డిఎస్పీలు, 15 మంది సిఐలు, 37 మంది ఎస్సైలు, 69 మంది ఎఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, 221 మంది పోలీస్ కానిస్టేబుల్స్, ఇతర భద్రతా సిబ్బందితో కలిసి 477 మందిని పోలింగ్ ప్రక్రియకు వినియోగించుకోనున్నారు. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 70 మంది జోనల్ అధికారులను, 99 మంది రూట్ ఆఫీసర్లను నియమించారు. ఏలూరు జిల్లాకు సంబంధించి 10 మంది జోనల్ అధికారులు, 14 మంది రూట్ అధికారులను నియమించారు. ఏలూరు జిల్లాకు సంబంధించి కలెక్టరేట్ కు సమీపంలోని గిరిజన భవన్, జంగారెడ్డిగూడెంలో ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం ఎన్నికల సామాగ్రి పంపిణీ సెంటర్లను ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఓటింగ్ కు సంబంధించి 1199 బ్యాలెట్ బాక్సులు కేటాయించగా ఏలూరు జిల్లాలో 217 బ్యాలెట్ బాక్సులు కేటాయించడం జరిగింది. ఈనెల 27వ తేది సాయంత్రం 4 గంటల వరకు డ్రై డేగా మద్యంపై నిషేదం ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీచేయడం జరిగిందన్నారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు



అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 18002331077 మరియు ఓటర్లు తమ ఓటు, పోలింగ్ స్టేషన్ వివరాలు తెలుసుకునేందుకు 1950 నెంబర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఓటు వేయడానికి వెళ్ళేటప్పుడు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 12 రకాలైన ఆధార్ కార్డు, పాన్ కార్డు, దివ్యాంగుల సర్టిఫికెట్, ఓటరు గుర్తింపు కార్డు, పాస్ పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, డిపార్టుమెంట్ ఫోటో గుర్తింపుకార్డు, జాతీయ హామీ ఉపాధి పథకం జాబ్ కార్డు, బ్యాంకులు, తపాలా శాఖలు జారీచేసిన ఫోటోతో ఉన్న పాస్ బుక్, పెన్షన్ డాక్యుమెంట్, తదితరాలైన ఫోటో గుర్తింపు కార్డులలో ఎదోఒకటి తీసుకువెళ్లాని సూచించారు. క ృష్?-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి ఏలూరు జిల్లాలో 8 మండలాల్లో 21 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ నియోజకవర్గ పరిధిలో 16,099 ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోనున్నారన్నారు. ఎన్నికల నిర్వహణకు 150 మందిని ఎన్నికల సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. పోలింగ్ కు 80 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ద్వారా ఎన్నికల సామాగ్రిని అందజేయడం జరిగిందన్నారు.

## శివనామస్మరణతో మార్మోగుతున్న శివాలయాలు

### ఘనంగా కళ్యాణ మహోత్సవాలు



దొర్నిపాడు ఫిబ్రవరి 26 పల్లె వెలుగు మహాశివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని భవాని సిద్దేశ్వర స్వామి దేవాలయం తో పాటు గ్రామాలలో ఉన్న అన్ని శివాలయాల్లో బుధవారం ఉదయం ఐదు గంటల నుండి శివాభిషేకాలు శివనామస్మరణతో శివాలయాలు భక్తులతో మారుమోగుతున్నాయి శివరాత్రి పండుగ ఉత్సవ కార్యక్రమాలనుదేవాదాయ ధర్మాదాయ వారి ఆధ్వర్యంలో ఆలయాల ఈవోలు చంద్రుడు, వీరయ్య ,ఆధ్వర్యంలో ఘనంగా పండుగ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయాల అర్చకులు నాగేశ్వర శర్మ, శివకుమార్ శర్మ, ఆనంద్ కుమార్ తేజ, శర్మలుతెలిపారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గోవిందిన్నెగ్రామంలోని గౌరీ నాగేశ్వర స్వామి కళ్యాణంలో ఆనంద్ కుమార్ శర్మ, పల్లవి ,బాలచంద్రుడు, క ృష్?వేణి దంపతులు చాకరాజు వేముల గ్రామంలోని గౌరీ భోగేశ్వర స్వామి కళ్యాణంలో గోపాల్, మహాలక్ష్మి ఎండూరి తిరుపాలు, తిరుపతమ్మ దంపతులు అదేవిధంగా దొర్నిపాడు భవాని సిద్దేశ్వర స్వామి కళ్యాణం లో ప్రవీణ్ కులాయి, ప్రశాంతి దంపతులు చేత కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు అనంతరము భక్తులకు అల్పాహారము తీర్థ ప్రసాదాలు గ్రామోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమాలను గ్రామ ప్రజలు పెద్దల సహకారంతోనిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటరామిరెడ్డి ఎండూరు గోపాల్ గ్రామాల పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ దగాకోరు బడ్జెట్ ను వ్యతిరికించండి

**-భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ -జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్**




నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 26 . పల్లె వెలుగు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలను దగా చేసేదిగా ఉందని, భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ విమర్శించారు. బుధవారం నంద్యాల జిల్లా, నందికొట్కూరు పట్టణంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో గ్రామీణ ఉపాధి హామీ పథకానికి భారీగా కోతలు విధించారని, దీనివలన పేదలు వలసలు పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. పేదలు ఆకలి చావులకు గురయ్యే ప్రమాదం ఉందని, ప్రజా పంపిణీ వ్యవస్థకు భారీగా నిధులు తగ్గించడం అన్యాయమన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలోనూ, సబ్సిడీ ఇవ్వడంలోనూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని మండిపడ్డారు. అదేవిధంగా పేదలకు ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు భారీగా కోతలు విధించడం అన్యాయమని అన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారే తప్ప, ఏ రంగానికి, అభివ ృద్ధికి నిధులు బడ్జెట్లో కేటాయించలేదని విమర్శించారు. వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమకు, పోలవరం నిర్వాసితులకు మొండి చేయి చూపించారని అన్నారు. రాష్ట్ర రాజధానికి నిధులు కేటాయించకుండా మరో మారు రాష్ట్రాన్ని మోసం చేశారని అన్నారు.

# ట్రాక్టర్ బోల్తా మరణించిన కుటుంబాన్ని ఆదుకోవాలి

**-సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 26 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా పాణ్యం మండలం తొగర్చిడు గ్రామంలో ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో చనిపోయిన మహిళను గాయపడిన వారిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో బుధవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి బాల వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు డేవిడ్, రత్నమయ్య, జయన్న లతో కలిసి పరామర్శించడం జరిగింది.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ చనిపోయిన మహిళ కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని మరియు తీవ్ర గాయాలతో చేతులు కాళ్లు నడుము విరిగిన మహిళలకు కూడా నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సాయంత్రం మూడు గంటల సమయంలో ట్రాక్టర్ బోల్తా పడి సుమారు 35 మంది మహిళలకు గాయాలతో పాటు ఒక మహిళ చనిపోవడం జరిగినది. అందులో 8 మంది మహిళలకు కాళ్లు చేతులు విరగడంతో పాటు వారిలో ఒకరికి నడుము విరిగినదని ఆ కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని పాణ్యం నియోజకవర్గం తొగర్చిడు గ్రామానికి చెందిన మహిళలు ఊరుమార్పురం గ్రామానికి వచ్చి పొగాకు దోరణాలు కుట్టి సాయంకాలం తిరిగి వారి ఇండ్లకు చేరుకోవడానికి ట్రాక్టర్ పైన తొగర్చిడు గ్రామానికి బయలుదేరారు. అయితే రెండు గ్రామాలకు మధ్యలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడడంతో సుమారు మూడు గంటల సమయమున ఘోర ప్రమాదం జరిగినదన్నారు. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మరణించడం జరిగినదని,మిగతా 32 మంది మహిళలకు తీవ్ర గాయాలతో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి నందు చేరారని



అందులో చాలామంది పేద కుటుంబాల నుంచి పనిచేసుకొని బ్రతికే వాళ్లే కాబట్టి వారి కుటుంబాలను ఆదుకోకపోతే సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బాధ్యతలను కలుపుకొని ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

## శివుడి చిత్రాన్ని గీసిన వెలుగోడు చిత్రకారుడు..





పల్లె వెలుగు వెలుగోడు: పట్టణం కు చెందిన చిత్రకారుడు కళ్యాణ్ మహాశివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పెన్నుతో శివుడి చిత్రాన్ని గీశారు ఆయన మాట్లాడుతూ శివుడి చిత్రాన్ని గీయడానికి ఆరు గంటల సమయం పట్టిందని తెలిపారు. శివుడి చిత్రాన్ని తీర్చి దిద్దిన కళ్యాణ్ కు పలువురు అభినందించారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఆరో రోజుకు చేరిన రిలే దీక్షలు





## ఇంటి పట్టాలుఇవ్వమంటే-కట్టుకున్న గూడులను కూల్చేస్తాం అనడం సరికాదు

బద్వేల్ ఫిబ్రవరి 26 పల్లె వెలుగు : గోపవరం మండలం పి.పి కుంట వద్ద ప్రభుత్వ భూమిలో 365 రోజులు గ గుడిసెలు రేకుల షెడ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్న వారికి అక్కడేఇంటి పట్టాలుమంజూరు చేయాలని మౌలికసౌకర్యాలు అయిన మంచినీళ్ళు,రోడ్లు, కరెంటు ఏర్పాటుచేయాలని, కబ్జాయిన ప్రభుత్వ భూములు స్వాదీనం చేసుకోకుండా మా గుడిసెల జోలికి వస్తే తిరుగుబాటు చేస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ .నాగ సుబ్బారెడ్డిహెచ్చరించారు బుధవారం పి. పి కుంట వద్ద జాతీయ రహదారి ప్రక్కన రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన అయన మాట్లాడుతూ..... ఇల్లు లేని గ్రామీణ ప్రాంత నిరుపేదలు 2024 ఫిబ్రవరి 4వ తేదీ న ప్రభుత్వ బంజరు భూమి అయిన 1561 నందు గుడిసెలు వేసుకొనిఉండగా వారి సమస్యలు పరిష్కరించాల్సిన రివెన్యాఅధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పైపెచ్చు ఈ మధ్యకాలంలో మీరు ఇక్కడఇండ్ల నిర్మాణం చేపట్ట వద్దని ప్రతిరోజు అధికారుల వేధింపులు ఎక్కువ అయినాయి, మండలంలో గోపవరం బేతయపల్లి, మడకలవారిపల్లిలో వందల ఎకరాల భూములు అన్యాక్రంతం అయినాయి రెవిన్యూ కార్యాలయం ఎదురుగా ఉన్న భూములనుండి పి. పి కుంట వరకు ఆక్రమించుకున్న ఒక్క ఎకరం అయిన స్వాధీనంచేసుకున్నారా! చేసుకోక ఇంకా ఖాళీ భూములు ఏమున్నాయని వెతికి సిండికేటురాజకీయ నాయకులకు (వైసీపీ -టిడిపి)కట్టబెట్టాలని చూస్తున్నారని అధికారులకు చిత్తశుద్ధి ఉంటే అక్రమార్కులపై కేసులు పెట్టి ప్రభుత్వ భూములోహెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనిఆయనడిమాండ్ చేశారు. 365రోజులుగా ఉన్న పేదలకు పట్టాలి ఇవ్వకపోగా కూలగొడతామని బెదిరించటం సరైంది కాదని ఈ దీక్షలు ప్రధాన ఉద్దేశం అధికారుల నుండి నిర్దిష్టమైన హామీ ఇచ్చేవరకు కొనసాగిస్తామనిఆయనతెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ భూపోరాట కమిటి కన్వీనర్ పి.వి.రమణ, శాఖ కార్యదర్శి వెంకటయ్య సహాయ కార్యదర్శి ఓబులేసు కమిటీ సభ్యులు గురవయ్య, సుబ్బారాయుడు, కే . పెంచలయ్య ఓబులమ్మ లక్ష్మమ్మ సుప్రజ తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం చేద్దాం...ప్రజల ప్రాణాలు కాపాడుకుందాం

**యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్)**

కర్నూలు పల్లె వెలుగు .ప్రతిఒక్కరు రక్తదానం పట్ల అవగాహనా పెంచుకోవాలని, అత్యవసర సమయాల్లో రక్తదానం చేయడం వల్ల ఎన్నో ప్రాణాలు కాపాడుకోవచ్చు అని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) రాష్ట్ర నాయకులు నీలం సత్యనారాయణ, కర్నూలు నగర కార్యదర్శి మునిస్వామిలు అన్నారు.బుధవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో వాయిస్ ఆఫ్ ఇండియా స్టాఫ్ రిపోర్టర్ జె. నాగరాజు సతీమణి జె.లక్ష్మిదేవికి యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం నాయకులు, మన తెలుగు దినపత్రిక,విఎస్ 9 టీవీ కర్నూలు ప్రతినిధి వి.విజయ్ కుమార్ రక్తదానం చేశారు.ఈ సందర్భంగా నీలం సత్యనారాయణ, మునిస్వామిలు మాట్లాడారు.జె.లక్ష్మీదేవి అనారోగ్యంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతుంది.ఈ నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న విజయ్ కుమార్ ఆమెకు రక్తదానం చేయడం అభినందనీయం అన్నారు. అత్యవసర సమయాల్లో ప్రతి ఒక్కరికి రక్తం అవసరం ఏర్పడుతుందని అన్నారు.మానవత్వంతో వారికి రక్తం ఇవ్వడం వల్ల వారి ప్రాణాలను కాపాడుకోగలిగిన వారమవుతాం అని చెప్పారు.రక్తదానం పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం రక్తదాత విజయ్ కుమార్ ను అభినందించారు.విజయ్ కుమార్ మాట్లాడుతూ తాను ఇప్పటికే సుమారు 10సార్లు రక్తదానం చేశానని తెలిపారు.రక్తదానం చేసిన సందర్భంలో బాధితుల కళ్ళలో సంతోషం నాకు ఆశీర్వాదాలుగా భావిస్తానని చెప్పారు. రక్తం ఇవ్వడం వల్ల ఎలాంటి నష్టం కలగదని,కొద్దిరోజులలోనే మన శరీరంలోకి కొత్త రక్తం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ శ్రీనివాసులు,జె. నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



## పేదలను విస్మరిస్తే ఉసురు తగులుతుంది

**సి.పి.ఐ. జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుబ్బరాయుడు**

బద్వేల్ ఫిబ్రవరి 26 పల్లె వెలుగు : బద్వేల్ నియోజకవర్గ కేంద్రమైన బద్వేల్ పట్టణం సి. కొత్తపల్లి లోని సి.ఆర్.నగర్. నందు స్థానిక ప్రజలు ప్రభుత్వ స్థలాలు నందు చిన్నపాటి నివాస గ ృహాలు ఏర్పాటు చేసుకొని ఉపాధి లేక పట్టణంలో కూలి పనులు చేసుకొని పేదలు జీవిస్తూ ఉంటే పేదలపై పెత్తందారుల పెత్తనం ఎక్కువైందని వీరికి ప్రభుత్వ అధికారులు వత్తాసు పలకటం చూస్తుంటే వీరికి పేదల ఉసురు తగిలి పుట్టగతులు లేకుండా పోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.6వ రోజు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించిన సందరరేగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ పట్టణం ఇంత పెద్దగా విస్తరించడం ఇష్టం లేని బూర్జువా పార్టీల నాయకులు తమ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని ఇదే కొనసాగితే ఎర్రజెండా చేత బూని పేదల ఆకలి కేకలకు ఆగ్రహాలకు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. పేదలు నివాసం ఉన్న ప్రాంతంలోనే వీరికి ఇంటి పట్టాలు మంజూరు చేసి మౌలిక సదుపాయాలైన త్రాగునీరు. కరెంటు. రోడ్డు. సౌకర్యాలు కల్పించి ప్రభుత్వమే పక్కా గ ృహాలను నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం పేదల యొక్క సమస్యలు నెరవేర్చకపోతే ఉద్యమాన్ని ఒక కడప జిల్లాలోని కాక రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా మలుచుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 6.వ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారు. బి. భారతి, జి .ఎల్లమ్మ, ఎం. పిరాంబి, ఏ. పీరమ్మ,జి.వరలక్ష్మి, టి. ప్రమీల,ఎన్. ఆశ,ఎన్. మహేష్, పి.సుధాకర్, సి.రవి,బి. రామ సుబ్బారెడ్డి, కే. నర్సయ్య,ఎం. కొండయ్య, బి. సింహాద్రి,ఎల్. రమణయ్య,ఎం. నాగయ్య,జి. గంగి నాయుడు,ఎస్.స్వాతి,ఎస్. భాను,ఎస్.వెంకటలక్ష్మి, దేవి. ఈ కార్యక్రమం నందు సి.పి.ఐ. పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# డిఈఓపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

## -మంత్రి దగ్గర మెప్పుకోసం లాలూచీ పడుతున్న డిఇఓ సస్పెండ్ చేయాలి

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 26 . పల్లె వెలుగు ):బనగానపల్లె పట్టణంలో విధులు నిర్వహిస్తున్న గిరిజన ఉపాధ్యాయుడి ని ఉద్దేశపూర్వకంగా వేధిస్తూ అవమానపరుస్తూ సస్పెన్షన్ గడువు పూర్తయిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విధులకు హాజరుకావాలని అనుమతించిన నంద్యాల డీఈవో జనార్ధన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు చేపడుతూ మంత్రి దగ్గర మెప్పుకోసం రాజు నాయక్ ను వారి కుటుంబాన్ని వేధిస్తున్న నంద్యాల డిఇఓ ఎస్ సి ఎస్ టి అట్రాసిటీ కింద కేసు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక ృద్దీన్ ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి మోట.రాముడు, జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ లు డిమాండ్ చేసారు.సిపిఐ జిల్లా కార్యాలయం నందు విలేకరుల సమావేశం జరిగినది.ఈ సమావేశం నందు సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్.రంగనాయుడు మాట్లాడుతూ బనగానపల్లె మండలం బనగానపల్లె బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కే. రాజు నాయక్ ను అసంబద్ధ ఆరోపణలతో విధుల నుండి సస్పెన్షన్ చేయడం జరిగింది. అయితే నిబంధన ప్రకారం ఆరు నెలలకు మించి సస్పెన్షన్ గడువు పెంచరాదు అన్న నిబంధనలో ఉన్న, నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి గారు రాజకీయ నాయకుల అడుగులకు -మడుగులు వత్తుతూ రాజు నాయక్ పై కక్ష సాధింపుచర్యలకు దిగడం సమంజసం కాదు.డిఇఓ రాజకీయాలు చేయాలి అనుకుంటే తన ఉద్యోగానికి రాజీనామా చేసి తనకు నచ్చిన పార్టీ కండువా వేసుకుంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ ఒక ప్రభుత్వ అధికారిగా ఉంటూ సాటి ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలకు పూనుకుంటే,గతంలో పనిచేసిన కడప డీఈవో రాఘవరెడ్డి గారికి, రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ప్రతాప్ రెడ్డి గారికి,ముప్వ రామలింగం గారికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.ఇప్పటికైనా రాజు నాయక్ సస్పెన్షన్ ఎత్తివేయకుంటే డిఇఓ జనార్ధన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంద ని హెచ్చరిస్తూ. ఇదే విషయంపై ఇప్పటికే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామక ృష? గారు రాష్ట్ర ముఖ్యమంత్రి ని, విద్యా శాఖ మంత్రిగారిని, ఆర్థిక శాఖ మంత్రులను కలిసి గత ప్రభుత్వంలో అధికారులు అనుసరిస్తున్న విధానాలే ఈ ప్రభుత్వంలోకూడా అధికారులు అనుసరిస్తున్నారని చెప్పడానికి నంద్యాల జిల్లా డిఈఓ జనార్ధన రెడ్డి చేస్తున్న చర్యలే నిదర్శనమని తగు ఆధారాలతో వారి ద ృష్టికి తీసుకొని వెళ్లడానికి గత రెండు రోజులుగా ప్రయత్నం



జరుగుతున్నదని సస్పెండ్ అయిన ఉపాధ్యాయులకు నిబంధనలను బట్టి నిలిపేసిన జీతాభత్యాలు రెండు రోజులు ఆలస్యమైనా తిరిగి పొందగలడు .కానీ సస్పెన్షన్ కాలంలో పాఠాలు నష్టపోయిన విద్యార్థులకు జరిగిన నష్టాన్ని డీఈవో జనార్ధన్ రెడ్డి గారి బాధ్యత వహిస్తారా భావి భారత పౌరులకు పాఠ్యాంశాలు బోధించకుండా సస్పెన్షన్ బూచితో ఉపాధ్యాయులను బోధనకు దూరంగా ఉంచడం మంచిది కాని సుప్రీంకోర్టు కోర్టు తీర్పులను కూడా ఈయన గమనించక పోవడం దురద ృష్టం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే నంద్యాల డిఈఓ జనార్ధన్ రెడ్డి ఉపాధ్యాయుడు రాజు నాయక్ ను విధుల్లోకి తీసుకోవాలని లేనిపక్షంలో సిపిఐ. విద్యార్థి. ప్రజా సంఘాలు ఆయనకు అండగా నిలబడి పోరాడుతామని పై నాయకులు తెలిపారు.

# యాగంటిలో రెడ్ క్రాస్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి బీసీ దంపతులు







నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 26 . పల్లె వెలుగు ):మహాశివరాత్రి పర్వదినం సందరరేగా దాదాపు 5 క్షేత్రాలలో ఈరోజు ఉచిత వైద్య శిబిరాలు ప్రారంభించడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు బనగానపల్లె మండలం యాగంటి క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి బీసీ దంపతులు ప్రారంభించగా సైపుల్ల అమీర్ తదితరులు పర్యవేక్షించారు. మహానంది క్షేత్రంలో ఏర్పాటుచేసిన రెడ్ క్రాస్ ఉచిత వైద్య శిబిరాన్ని ఆర్డిఓ విశ్వనాథ్ ఎమ్మార్వో రమాదేవి ప్రారంభించగా అమర్నాథ్ శ్రీనివాసులు రాంప్రసాద్ చంద్రశేఖర్ కమలాకర్ తదితరులు పర్యవేక్షించారు.గడివేముల మండలం భోగేశ్వరం క్షేత్రంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎస్సై మరియు ఆర్ఎంపీడబ్ల్యూయే రాష్ట్ర అధ్యక్షుడు తెలకపల్లి రాధాక ృష? గారు ప్రారంభించగా క ృష?య్య శ్రీధర్ తదితరులు పర్యవేక్షించారు .డోన్ బుగ్గ క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ రితీష్ రూరల్ ఎస్సై మమతా గారు ప్రారంభించగా రెడ్ క్రాస్ సభ్యులు వెంకటేశ్వర్లు బాలసుబ్బయ్య మహమ్మద్ రఫీలు పర్యవేక్షించారు .ఓంకారం పుణ్యక్షేత్రంలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ వైద్య శిబిరాన్ని రెడ్ క్రాస్ జిల్లా సెక్రెటరీ డాక్టర్ మమతారెడ్డి ఆర్ఎంపీడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షుడు రొక్కం నాగేశ్వర్ రెడ్డి గారు ప్రారంభించగా రెడ్ క్రాస్ సభ్యులు షరీఫ్ శ్రీనివాసులు మోహన్ తదితరులు పర్యవేక్షించారు.దస్తగిరి పర్ల మాట్లాడుతూ పాదయాత్ర కోసం ఏర్పాటుచేసిన ఆత్మకూరు క ృషా?పురం వైద్య శిబిరము పెచ్చరు వైద్య శిబిరము నిన్నటితో ముగిశాయని శ్రీశైలంలో నందిమండపం దగ్గర కైలాస ద్వారం దగ్గర నాగశేషులు ఆధ్వర్యంలో ఇంకా మూడు రోజులపాటు రాత్రి పగలు నడుస్తాయని కర్నూల్ రెడ్ క్రాస్ మెంబర్ అరుణ తదితరులు ఎవరైతే శిబిరాలలో సేవలు అందిస్తున్నారని దాదాపు 7 చోట్ల శివ భక్తుల కోసం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు రాత్రి పగలు అందుబాటులో ఉంటాయని భక్తులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు శివ భక్తులకు మహానంది క్షేత్రంలో రక్తదాన ఉద్యమాన్ని అలవాటు చేయాలని లక్ష్యంతో ఇండియన్ రెడ్ కా సోసైటీ ఆధ్వర్యంలో మహానంది క్షేత్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని నంద్యాల అడిషనల్ ఎస్పి మంద జావలి గారు ప్రారంభించగా విజయ బ్లడ్ బ్యాంకు కు చెందిన బాబా ఫక్రుద్దీన్, ప్రవీణ్ మరియు నంద్యాల బ్లడ్ సెంటర్ కు చెందిన అచ్యుత్ ప్రవీణ్ తదితరులు పర్యవేక్షించారు.అలాగే ఉదయానంద హాస్పటల్ వారి ఆధ్వర్యంలో 35 సంవత్సరాలు దాటిన మహిళలకు ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరము ఏర్పాటు చేయడం జరిగింది ఉదయానంద హాస్పిటల్ రహమాన్ సిబ్బంది తదితరులు దీనిని నిర్వహించారు .రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు జిల్లా సభ్యుడు ఉస్మాన్ భాష జిల్లా చైర్మన్ తో పాటుగా జిల్లాల్లో వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన శిబిరాలను సందర్శించారు .భగవంతుని సేవలో భక్తులు భక్తుల సేవలో రెడ్ క్రాస్ అని సేవా విధానముతో కొన్ని వేల మంది భక్తులకు రెడ్ క్రాస్ వైద్య శిబిరాల ద్వారా సేవలందిస్తున్నామని అన్నారు.

# శ్రీ వేంకటేశ్వర కళ్యాణం కమనీయం.....రమణీయం







చాగలమర్రి. ఫిబ్రవరి 26 . పల్లె వెలుగు నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం ముదురాళ్ళపల్లే గ్రామంలో పూజారులు శివ శంకర్ శర్మ , దుర్బాక అనిల్ కుమార్ శర్మ వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రతి నెల శ్రవణా నక్షత్రం సంధరరేగా ఆలయములో కళ్యాణం అంగరంగ వైభవంగా కళ్యాణం జరుగుతుందని తెలిపారు.అనంతరం దేవాలయము చుట్టూ పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు.భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు పులి చిన్న ఓబుల్ రెడ్డి ధర్మపత్ని పద్మావతి , ఉభయదాతలు అయ్యపు రాజ ధర్మపత్ని సుజిత , పబ్బతి రమణయ్య ధర్మపత్ని రజనిప్రియ , వల్లంకొండు క ృష?మూర్తి ధర్మపత్ని లలితమ్మ , గ్రామ భక్తులు , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.

# యాగంటిలో అత్యంత వైభవంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు











## స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దంపతులు

బనగానపల్లె ఫిబ్రవరి 26 పల్లె వెలుగు సుప్రసిద్ధ శైవక్షేత్రం యాగంటిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయకాలం నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు శ్రీ ఉమామహేశ్వరస్వామి వారికి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి - ఇందిరమ్మ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులందరికీ శివరాత్రి పర్వదిన శు భాకాంక్షలు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందరరేగా హెల్త్ క్యాంపు, బ్లడ్ డొనేషన్ క్యాంపు, మజ్జిగ కేంద్రాలను మంత్రి ప్రారంభించారు, అనంతరం క్యూలైన్లు, మౌలిక వసతి సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించి భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని యాగంటికి విచ్చేసే భక్తులకు 3 రోజుల పాటు సొంత నిధులతో ఉచిత లడ్డూ ప్రసాదం, ఉచిత టోల్ గేట్ ఎంట్రీ సదుపాయం, కూలర్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి దంపతులతో పాటు యాగంటి దేవస్థానం అధికారులు, అర్చకులు, ఆలయ సిబ్బంది, స్థానిక నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిన... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .



కర్నూలు పల్లె వెలుగు ....మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి బుధవారం శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీశైలం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు.ఉమ్మడి కర్నూలు జిల్లాలో శైవ క్షేత్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పోలీసు అధికారుల ద్వారా తెలుసుకుంటూ దిశా నిర్దేశం, పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలన్నారు.విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రయాణికులకు , వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రశాంత వాతావరణం ఉండే విధంగా చూడాలన్నారు.



## ఆరోగ్యానికి ప్రకృతి వ్యవసాయమే ఉత్తమం

కుప్పం, ఫిబ్రవరి 26 పల్లె వెలుగు . : చిత్తూరు జిల్లా కుప్పం పట్టణంలోని బిజెపి జిల్లా నాయకుడు డాక్టర్ తులసీనాథ్ ప్రక ృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వ్యవసాయ పంట పొలాల్లో రసాయనం వాడుతున్నారని అందువలన ఆరోగ్య సమస్య దెబ్బతింటుందని అన్నారు. ప్రక ృతి వ్యవసాయం చేయటం వలన అందులో నుంచి వచ్చే పంటలు ఆరోగ్యకరమని అన్నారు. ప్రతి ఒక్క రైతు రసాయనం లేని పంటను, ప్రక ృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ఆరోగ్యవంతమైన జీవనం గడపటానికి ప్రక ృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలు వినియోగించుకోవాలని పేర్కొన్నారు.





# కన్నులపండువగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు.





## ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు నివాసంలో ప్రత్యేక పూజలు. హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఎమ్మెల్యేలు, తెదేపా నేతలు, కూటమి కుటుంబ సభ్యులు.

**ఎన్టీఆర్ జిల్లా, చీఫ్ బ్యూరో ఐతవరం, 26. పల్లె వెలుగు** మహాశివరాత్రి పర్వదినాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట క ృష?ప్రసాదు ఘనంగా నిర్వహించారు. ఆయన స్వగ్రామమైన ఐతవరం గ్రామంలోని స్వగ ృహంలో బుధవారం ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో శాసనసభ్యులు క ృష?ప్రసాదు ఆయన సతీమణి శిరీషకుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా విఘ్నేశ్వర పూజ నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ సంప్రదాయం ప్రకారం పూజ కార్యక్రమం కొనసాగించారు. పరమేశ్వరుని ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే క ృష?ప్రసాదు ఆకాంక్షించారు. లోకమంతా మార్మోగుతున్న శివనామస్మరణతో ఆ భోళా శంకరుడు మీరు కోరుకున్న ప్రతి వరాన్ని ప్రసాదించాలని, మీ ఇంటిల్లిపాదికీ ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, విజయాన్ని అందివ్వాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐతవరంలోని ఎమ్మెల్యే క ృష?ప్రసాదు నివాసం కోలాహలంగా మారింది.

ఈ కార్యక్రమంలో మాజీ హోంమంత్రి వర్యులు వసంత నాగేశ్వరరావు వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి క ృష?బాబు ఏపీ మాదిగ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి , విజయవాడ పార్లమెంట్ సభ్యులుకేశినేని శివనాథ్ (చిన్ని) ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురాం , ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు కొలికేపూడి శ్రీనివాసరావుశ్రీ రాం రాజగోపాల్ బొండా ఉమామహేశ్వరరావు మాజీమంత్రి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా ఉమ్మడి క ృషా?జిల్లా పరిషత్తు మాజీ చైర్ పర్సన్ గద్దెఅనురాధ మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) మైలవరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి శ్రీ నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల)గారు, టీడీపీ నాయకులు, ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, మీడియా సోదరులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ అహోబిలేసుని కి ఇస్కాన్ టెంపుల్ వద్ద భారీ స్వాగత ఏర్పాట్లు, పూజలు




**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 26 పల్లె వెలుగు** అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవం చివరి రోజు న అహోబిలం ఇస్కాన్ మందిరానికి బుధవారం రాత్రి 11 గంటలకు ఉత్సవ మూర్తులు చేరుకున్నారు. స్వామివారికి ఇస్కాన్ అహోబిలం ఇన్చార్జి చంద్రకేశవదాస్ ప్రభు ఆధ్వర్యంలో లో ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్కాన్ అహోబిలం ఇంచార్జి చంద్రకేశవ దాస్ మాట్లాడుతూ రుద్రవరం నుండి విచ్చేసిన స్వామివారి పల్లకికి ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేశామని తెలిపారు. పలు సాంస్క ృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు, భక్తులకు అన్ని వసతులు కల్పించామని అన్నారు. అలాగే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజన తదితర కార్యక్రమాలను జయప్రదం చేషారని చంద్రకేశవదాస్ ప్రభు తెలిపారు.



## చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి 25వేల విరాళం

**బనగానపల్లె ఫిబ్రవరి 26 పల్లె వెలుగు** నందవరం లో వెలసిన చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివ ృద్ధి నిమిత్తం చెన్నై వాస్తవ్యులు గురు స్వామినాథన్, బాబు జనార్దన్ వారి కుటుంబ సభ్యులు 25,000/- రూ చందాను బుధవారము కార్యనిర్వహణాధికారిని కామేశ్వరమ్మకు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు వేద పండితులు పాల్గొన్నారు.



## ముచ్చట్ల క్షేత్రం లో వెలసిన శ్రీ భ్రమ రాంబ సమేత మల్లిఖార్జునుడును దర్శించుకున్న సీఐలు..



**బేతంచెర్ల ఫిబ్రవరి, 26 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలపరిధిలో ముచ్చట్ల క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ భ్రమరాంభ సమేత మల్లిఖార్జున స్వామివారిని బేతంచెర్ల ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర రావు మరియు సీఐడి సీఐ అశోక్ దంపతులు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం శ్రీ స్వామి అమ్మ వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి చంద్రశేఖర శర్మ వెంకటేశారావు, అశోక్ దంపతులను ఆశీర్వదించి శ్రీ స్వామి అమ్మ వార్ల తీర్థ ప్రసాదములు అందజేశారు.

## మల్లప్ప కొండకు నిప్పు



**కుప్పం, ఫిబ్రవరి 26 పల్లె వెలుగు** చిత్తూరు జిల్లాలో ఆంధ్ర, కరా?టక సరిహద్దులోని గుడిపల్లి మండలంలోని మల్లప్ప కొండకు ఆకతాయిలు బుధవారం సాయంత్రం నిప్పంటించారు. మహాశివరాత్రి సందర్భంగా మల్లప్ప కొండపై ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉదయం నుంచి ఆలయానికి భక్తుల తాకిడి అధికంగా ఉంది. అయితే సాయంత్రం ఒక్కసారిగా మల్లప్ప కొండ తగలబడుతుండగా పోలీసులు ఎక్కడికి అక్కడ ట్రాఫిక్ ఆపివేశారు.

## మహాశివరాత్రి కోసం ముస్తాబాయినా 1వ రోడ్ శివాలయం.

కట్టు పోలీస్ బందోబస్త్ మధ్యలో జరగన్ను మహాశివరాత్రి వైభవం. భక్తి శ్రదలతో శివరాత్రి జాగరణా, ఉదయం నుంచి సాయంత్రం వరుకు ఉపవాసం. శివ భక్తులందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు




## డ్రంకెన్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ లో పట్టుబడిన వారికి జరిమానా.



**కర్నూలు పల్లె వెలుగు ..** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా చర్యలు తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా కర్నూలు మూడవ పట్టణ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించారు . పట్టుబడిన మొత్తం 13 మంది పై కేసులు నమోదు చేశారు. కర్నూలు %జీఖీజవీ% కోర్టులో హజరు పరచారు. వీరందరికి జరిమానాలు విధించారు . డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ 6 మంది కి ఒక్కొక్కరి పై రూ. 3 వేల జరిమానా విధించారు. ఒపెన్ డ్రింకింగ్ లో పట్టుబడ్డ 7 మంది కి ఒక్కొక్కరి పై రూ. 1000/- జరిమానా విధించారు.

## సీఎంను కలిసిన రాష్ట్ర కార్యదర్శి



**కుప్పం, ఫిబ్రవరి 26 పల్లె వెలుగు .** కుప్పం నియోజకవర్గ బలిజ సంఘం అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్ సీఎం చంద్రబాబును కలిశారు. కుప్పం నియోజకవర్గంలోని గాజుల బలిజ కులస్తులకు ఓబీసీ ధ్రువ పత్రం ఇవ్వాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. దక్షిణాది రాష్ట్రాలలో కూడా ఓబిసి ధ్రువ పత్రం ఇస్తున్నారని సీఎం ద ృష్టికి తీసుకెళ్లారు. కుప్పంలో బలిజ కమ్యూనిటీ అభివ ృద్ధికి నిధులు కేటాయించాలని సీఎంకు విజ్ఞప్తి చేసినట్లు గోపీనాథ్ తెలిపారు.

## నంగునూరు పల్లెలోని శివపార్వతుల కళ్యాణం మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ పాతకోట బంగారు రెడ్డి గారు



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు . ప్రతినిధి, ఫిబ్రవరి, 26** గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ప్రొద్దుటూరు నియోజవర్గ శాసనసభ్యులుగా ఉన్నటువంటి శ్రీ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గారి సొంత నిధులతో నంగునూరు పల్లె గ్రామం నందు గల శివాలయము నందు నూతన కళ్యాణ మండపం నిర్మించడం జరిగింది నేడు ఆ పరమేశ్వరుడి మహాశివరాత్రి పర్వదినాన శ్రీ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గారు తన సొంత నిధులతో శివాలయము నందు నిర్మాణం జరిపినటువంటి నూతన కళ్యాణ మండపం నందు నేడు ఆ శివపార్వతుల మొదటి కల్యాణోత్సవం నిర్వహించే సందర్భంగా స్థానిక నంగునూరు పల్లె గ్రామ వైయస్ఆర్సీపీ నాయకుల ఆహ్వానం మేరకు నేడు శివపార్వతుల కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ పాతకోట బంగారు రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో నంగునూరు పల్లె గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## యాగంటి బసవన్న గోశాలలో శ్రీకృష్ణస్వామి విగ్రహ ప్రతిష్ట





**బనగానపల్లె ఫిబ్రవరి 26 పల్లె వెలుగు** యాగంటి క్షేత్రం యాగంటి బసవన్న గోశాలలో నూతనంగా నిర్మించిన శ్రీ క ృష? పరమాత్మ విగ్రహ ప్రతిష' కార్యక్రమానికి కాశిరెడ్డి నాయన ఆశ్రమం పీఠాధిపతి గణపతి స్వామి హాజరు అయి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,సతీమణి కాటసాని జయమ్మ ,అవుకు మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు, కాటసాని తిరుపాల్రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు

# శివనామస్మరణతో శైవ క్షేత్రాలు



**-భక్తులతో కిటకిటలాడిన పుణ్యక్షేత్రాలు**

**-భక్తులకు తప్పని కష్టాలు**

కొత్తపల్లి : పల్లె వెలుగు నల్లమల్ల అడవుల్లో వెలసిన శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులచే ఆలయాలు కిటకిటలాడాయి. బుధవారం మండలంలోని సప్తనదుల సంగమేశ్వరం, కొలనుభారతి. ఆలయాలు మహాశివరాత్రి పర్వదినం సందఠరేగా భక్తులతో కిటకిటలాడాయి. మహాశివరాత్రి సందఠరేగా సంగమేశ్వరాలయం వేరు జామున నుంచి భక్తులు పూజలు చేసుకునేందుకు బారులు తీరారు. సంగమేశ్వరాలయం. వద్ద ఉన్న క ృష్ా? నదిలో కుటుంబ సమేతంగా పుణ్యస్నానాలు ఆదరించి క ృష్ా?మ్మ ఒడిలో ఉన్న పురాతన దేవాలయాన్ని దూరం నుంచి దర్శించుకున్నారు. అలాగే ఎగువన ఉన్న ఉమామ హేశ్వరాలయంలో పురోహితులు తెలకపల్లి రఘు రామ శర్మ ఆధ్వర్యంలో భక్తులు పూజలు చేయించుకున్నారు. ఉమామహేశ్వరాలయంలో గుంతకల్ జడ్జి మంజుల కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొన్నారు. పురోహితులు ఆలయ చరిత్ర గురించి వారికి వివరించారు. ఇంతటి పురాతన, పవిత్రమైన ఆలయాన్ని దర్శించుకోవడం మా పూర్వజన్మ సుక ృతం అన్నారు. అలాగే కాశిరెడ్డి నాయన పత్రం ఆధ్వర్యంలో ఎరమ్రకం గ్రామానికి చెందిన గ్రామస్తులు ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శివపురం గ్రామ శివారులో వెలసి, రాష్ట్రంలోనే ఏకైక సరస్వతి దేవి -ఆలయంగా వీరాజిల్లుతున్న కొలను భారతి ఆలయానికి భక్తులు చేరుకొని అమ్మవారిని దర్శించుకొన్నారు. అమ్మవారిని ఆలయ పురోహితులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ చేసి ప్రాతఃకాలంలో మేలుకొలుపు, మంగళహారతి వంటి విశేష పూజలు నిర్వహించారు. సుమార ప్రాంతాలనుంచి భక్తాదులు సప్త శివాలయాలను సందర్శించి దేవతా మూర్తులకు విశేష పూజలు చేసుకున్నారు. ఇక్కడ ప్రత్యేకంగా ఎక్కువగా శివరాత్రి సర్వదినం పురస్కరించుకొని జగారణ కార్యక్రమంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటారు. వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాదాయ శాఖాధికారులు సేమియానాలు, క్యూలైన్లు ఏర్పాటు చేశారు.







# మహా శివరాత్రి ఉత్సవాలు

**గురుజాల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ,,,,**

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీజయనాగేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు,,,,**

నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 26 మహా శివరాత్రిని పురస్కరించుకుని బుధవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలంలో గురుజాల గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయంలోని శివలింగానికి అభిషేకాలు చేశారు. ఈ మేరకు ఆలయంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చేతుల మీద ప్రజలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ.. కోరికలు తీర్చే రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆలయంలో మరిన్ని సదుపాయాలు కల్పించాల్సి ఉందని, వాటికి సంబంధించిన అభివ ృద్ధి పనులు జరిగేలా క ృషి చేస్తానని హామీనిచ్చారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శు భాకాంక్షలు తెలియజేశారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ఆలయ అధికారులు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి స్వాగతం పలికి, సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఉపేంద్ర బాబు, ఎస్సై శ్రీనివాసులు, దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి పి,సి రాంప్రసాద్, ఎమ్మార్వో శ్రీనివాసులు ,టీడీపి మండల నాయకులు, దేశాయ్ గురు రాజ్, క్లస్టర్ ఇన్చార్జి కాసిం వలి, రైస్ మిల్ నారాయణరెడ్డి, ఈరన్న గౌడ్, నాగరాజ్ గౌడ్, జబ్బర్, డాక్టర్ ఈరన్న, గోపాల్, మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, డబ్బా ఈరన్న, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్ రాముడు , కానిస్టేబుల్స్ హనుమంతు, వీరేష్, వివిధ గ్రామాల నుంచి మహిళలు చిన్నారులు తరలివచ్చారు







# వైభవంగా మహా శివరాత్రి ఉత్సవాలు



**గురుజాల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో,,,,,**

**ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ప్రత్యేక పూజలు,,,,,**





నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 26 కర్నూలు జిల్లా ఆదోని డివిజన్ లో ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలంలో గురుజాల గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ సతీసమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయంలోని శివలింగానికి అభిషేకాలు చేశారు. ఈ మేరకు ఆలయంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ పాల్గొని వడ్డించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ కోరికలు తీర్చే రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆలయంలో సదుపాయాలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా నందవరం తహాశీల్దారు మరియు వారి సిబ్బంది, ఆలయ అధికారులు సబ్ కలెక్టర్ కి స్వాగతం పలికి, స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాసులు, తహాశీల్దార్, నందవరం, బి.మహేష్, డిప్యూటీ తహాశీల్దారు, సుబ్బా రెడ్డి, ఆర్.ఐ మరియు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



**మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నంద్యాల వరదరాజులరెడ్డి గారు**



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి,26 మహాశివరాత్రి సంధర్భంగా పట్టణ పరిధిలోని శ్రీ అగస్తేశ్వర స్వామి దేవస్థానం (శివాలయం) నందు శివపార్వతుల స్వామివార్లను దర్శించుకొని అనంతరం మాజీ మున్సిపల్ ఆసం రఘురామిరెడ్డి, వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించిన %మీాూ% నంద్యాల వరదరాజులరెడ్డి గారు అనంతరం %మీాూ% గారిని సన్మాణించిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి గారు, కళ్యాణ వ్యాఖ్యాత బ్రహ్మశ్రీ సోట్టు సాంబమూర్తి గారు తదితరులు

**ఘనంగా అంతరాష్టస్థాయి న్యూ కేటగిరి బండలాగుడు పోటీలు.**



నందికొట్కూరు ఫిబ్రవరి 26 పల్లె వెలుగు మహాశివరాత్రి పండుగ సందఠరేగా పట్టణంలోనే శ్రీశ్రీ జగద్గురు విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి శ్రీ గోవింద మాంబ వార్ల కళ్యాణ మహోత్సవ సందఠరేగా రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం జీవన జ్యోతి స్కూల్ సమీపంలో ఉన్న మైదానంలో అంతరాష్ట్ర స్థాయి న్యూ కేటగిరి బండలాగుడు పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ రాసి సుధాకర్ రెడ్డి, అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ పోటీలకు వివిధ జిల్లాల నుండి వ ృషభ రాజులు భారీగా తరలివచ్చాయి. అనంతరం చైర్మన్ సుధాకర్ రెడ్డి, సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి లు పూజ కార్యక్రమాల అనంతరం బండలాగుడు ఎద్దుల పందేల పోటీలను ప్రారంభించారు. బండలాగుడు ఎద్దుల పందాల పోటీలను వీక్షించడానికి పట్టణ ప్రజలు మరియు వివిధ గ్రామాల ప్రజల తరలివచ్చి ఆసక్తితో తిలకించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆలయ నిర్వాహకులు మరియు చైర్మన్ సుధాకర్ రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రాహుఫ్, లాలు, నాయకులు ఉస్మాన్ బేగ్,ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు రైతు సంఘం నాయకులు మాబు పాల్గొన్నారు.



# స్వామిఅమ్మవార్ల ప్రభోత్సవం

శ్రీశైలం ఫిబ్రవరి 26 పల్లె వెలుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ సాయంత్రం శ్రీ స్వామిఅమ్మవార్ల ప్రభోత్సవం నిర్వహించబడుతుంది. రథోత్సవంలో రథానికి చేసినట్లుగానే ప్రభోత్సవంలో కూడా ప్రభకు పలు రకాల పుష్పాలతో పుష్పాలంకరణ చేయడం జరుగుతుంది అదే విధంగా ప్రభోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య న ృత్యం, ముంబాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత న ృత్యం, వీరభద్రడోలు కుణిత, జాంజ్ పథక్ ( కరా?టక డోలు) కాళికా న ృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవన ృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు న ృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి.







# కేసముద్రం లయన్స్ క్లబ్ కు అవార్డుల పంట

**కేసముద్రం, ఫిబ్రవరి 26 పల్లె వెలుగు** : మంగళవారం రాత్రి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్తి గార్డెన్ లో జరిగిన రామసహాయం రీజియన్ మీట్ కార్యక్రమంలో కేసముద్రం లయన్స్ క్లబ్ కు 16 అవార్డులు వచ్చాయని క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ తెలిపారు. ఉత్తమ క్లబ్ అవార్డు, బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు, బెస్ట్ సెక్రెటరీ అవార్డు, బెస్ట్ ట్రెజరర్ అవార్డు, వరద బాధితుల సేవా అవార్డు, క్యాలెండర్ ఈవెంట్ అవార్డులు, కమిట్మెంట్ లయన్స్ అవార్డు తో పాటు బెస్ట్ బ్యానర్ ప్రజంటేషన్ అవార్డులు రాగా, ఈ అవార్డులు అన్ని రీజియన్ చైర్మన్ వెంకట్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ డాక్టర్ కే చంద్రశేఖర్, మామిడి అశోక్, రావుల నవీన్ రెడ్డి, లక్కాకుల సత్యనారాయణ, యర్నం శ్రీరాములు, చింత కరుణాకర్, బెజ్జం ప్రేమ్ కుమార్, మడిపెద్ది వెంకటేష్, సట్ల శివ భరత్, చామకూరి నరసయ్య, దాసరి అశోక్, గంజి వీరేందర్ రెడ్డి, మారం సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీమల్లికార్జున స్వామికి వెండి శరగోపం అందజేత.



**కేసముద్రం, ఫిబ్రవరి 26 పల్లె వెలుగు** : మహా శివరాత్రిని పురస్కరించుకొని మున్సి పాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామంలో మహిమాన్విత శ్రీభ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామికి బుధవారం వెండి శరగోపంను మాజీ సర్పంచ్, పిఎసిఎస్ ధన్నసరి డైరెక్టర్ కొండ్రెడ్డి శ్రీ వాణి రవీందర్ రెడ్డి దంపతులు అందజేశారు. బుధవారం శ్రీమల్లికార్జున స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇప్పటివరకు శ్రీభ్రమరాంభిక సమేత మల్లికార్జున స్వామికి భక్తులు సమర్పించిన 40 తులాల వెండి ఆభరణాలన్నింటితో శివుని ఆశీర్వాదం అందించే శరగోపమును చేయించినట్లు తెలిపారు. పరమేశ్వరుని కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, శివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడి పంటలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటూ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ గుట్టపై ఉన్న ఆలయంలోకి వెళ్లేందుకు భక్తుల సౌకర్యార్థం కొండ్రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో బీటీ రోడ్డు నిర్మాణంతో పాటు బండరాళ్లను తొలగించి చదును చేయించి విద్యుత్, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయించారు. తమ సోదరుడు శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం రూ.2.50 లక్షలతో భక్తులు గుట్టపైకి వెళ్లడానికి 104 మెట్ల నిర్మాణం కూడా చేయించి ఆలయ అభివృద్ధికి తోడ్పడ్డారు. ఈ మహాశివరాత్రి ని పురస్కరించుకొని భ్రమరాంబిక శ్రీమల్లికార్జున స్వామిల కళ్యాణ మహోత్సవమును కన్నుల పండుగగా నిర్వహిస్తుండడంతో విచ్చేయనున్న అశేష భక్తజనులకు స్వాగతం పలికారు.

# మహాశివరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు





**కేసముద్రం, ఫిబ్రవరి 26 పల్లె వెలుగు** : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దన్నసరి గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళి, ఇతర నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసముద్రం మండల ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరిపై శివుడి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. శివుడి దర్శనానికై విచ్చేసిన నాయకులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ డాక్టర్ అల్లం రమ, సీనియర్ నాయకులు బండారు దయాకర్, మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, వేముల శ్రీనివాస రెడ్డి, పోలెపాక నాగరాజు,

గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండ సురేష్, బందారపు వెంకన్న, కనుకుల రాంబాబు, శేఖర్ రెడ్డి, అజిత్ రెడ్డి, కొమాకుల రమేష్, నర్రా అశోక్, శ్రీధర్ యాదవ్, మహేష్, పవన్, కిషోర్, తండ మహేష్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మార్కెట్ డైరెక్టర్లు



**కేసముద్రం, ఫిబ్రవరి 26 పల్లె వెలుగు** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల ధనసరి గ్రామంలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో శివరాత్రి తిరస్కరించుకొని స్వామివారిని దర్శించుకున్న కేసముద్రం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మత సామరస్యాన్ని పాటించిన మార్కెట్ డైరెక్టర్ ఆయూబ్ ఖాన్ ను పలువురికి ఆదర్శంగా నిలిచారు. వీరితోపాటు ధన్నసరి పిఎసిఎస్ డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, తోట సుధాకర్, గొట్టం రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదంలో వదినపై
# కొడవలితో దాడి చేసిన మరిది



**కేసముద్రం, ఫిబ్రవరి 26(పల్లె వెలుగు** : ఇంటి స్థల వివాదంతో వదినపై మరిది కొడవలితో దాడి చేసిన ఘటన బుధవారం కేసముద్రం మండలం తౌర్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మూలస్తంభం తండాలో చోటు చేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మూల స్తంభం తండాకు చెందిన నునావత్ సోమ్లా ఐదుగురు కుమారులు. కాగా రెండవ కుమారుడు నునావత్ రవి, ఐదవ కుమారుడు నునావత్ రమేష్ లకు ఇంటి స్థలం విషయంలో గొడవలు జరుగుతున్నాయి. బుధవారం రవి భార్య రాజమ్మ, రమేష్ ఇద్దరి మధ్య వాగ్వివాదం జరగడంతో రమేష్ వదిన రాజమ్మ పై విచక్షణ రహితంగా కొడవలితో దాడి చేసినట్లు తెలిపారు. దీంతో రాజన్న తలపై తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హుటాహుటిన మహబూబాబాద్ ఏరియా హాస్పటల్ కి తరలించారు. ప్రస్తుతం రాజమ్మకు ఎటువంటి అపాయం లేదని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్నట్లు ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు.

# కీసరలో మహాశివరాత్రి సందర్భంగా శివపంచాక్షరి స్తోత్ర పారాయణం



**కీసర,పల్లె వెలుగు : ఫిబ్రవరి 26 :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కీసర శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సుధా స్వామి బృందం బుధవారం గ్రహ దోష నివారణార్థం శివుని యొక్క పంచాక్షరి స్తోత్రం పారాయణం చేశారు. శంకరాచార్య కృత శివానంద లహరి గానం ఆలపించారు. సుధా స్వామి బృందం మహిళలు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త నీలిమ, దుర్గా, సాయి, నాగశ్రీ, హరిణి, పద్మ, శారద, నిర్మల, లక్ష్మీబాయి, తులసి, ప్రవీణ, విజయలక్ష్మి, వసుందర, సుజాత, భారతి, శ్రీనిధి, శాలిని తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న తల పాగాలంకరణ



**శ్రీశైలం ఫిబ్రవరి 26 పల్లె వెలుగు** లింగోదపేకాల మహారుద్రాభిషేకం ప్రారంభమైన వెంటనే సాగాలంకరణ ప్రారంభించబడుతుంది. బ్రహ్మోత్సవాలలో జరిగే ఈ పాగాలంకరణకు ఎంతో ప్రత్యేకత ఉంది. మన వివాహాలలో పెండ్లికుమారునికి తలపాగ చుట్టడం ఒక సంప్రదాయం. ఈ ఆచారమే శ్రీశైల ఆలయంలో పాగాలంకరణ పేరతో ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ పాగా స్వామివారి గరాలేయ విమాన శిఖరం నుండి ముఖమండపంపై ఉండే నందులను అనుసంధానం చేస్తూ అలంకరించబడుతుంది. పాగాలను సమర్పించే భక్తులు నియమంతో భక్తిని మేళవించి రోజుకు ఒక మూర చొప్పున సంవత్సరంలో 365 మూరల పొడవుతో ఈ పాగాను నేస్తారు. ఈ పాగాలను అలంకరించే వ్యక్తి దిగంబరుడై పాగాను అలంకరిస్తాడు. దిగంబరుడై సాగాను అలంకరించవలసి ఉన్నందున పాగాలంకరణ సమయంలో ఆలయంలో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తారు. చిమ్మచీకటిలో పాగాలంకరణ చేయడం ఎంతో నేర్పుతో కూడుకొన్న పని. యథావిధిగా రాత్రి గం.10.00ల నుండి ప్రకాశం జిల్లా, చీరాల మండలం, హస్తినాపుర గ్రామానికి చెందిన పృథ్వీ వెంకటేశ్వర్లు గారి తనయుడు పృథ్వీ సుబ్బారావు స్వయంగా తెచ్చిన సాగాతో పాటు ఇతర భక్తులు సమర్పించిన పొగాలను కూడా స్వామివారికి అలంకరిస్తాడు.




# శీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో
## మండల టిడిపి నాయకులు దేశాయ్ గురురాజ్,,,,
## కుటుంబం తో ప్రత్యేక పూజలు ,,,,,



**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 26** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా నందవరం మండలంలో గురుజాల గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామిని ప్రత్యేక దర్శనం తీసుకున్నారు మండల టిడిపి నాయకులు దేశాయ్ గురురాజ్ దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు నందవరం మండలంలోని అన్ని గ్రామ ప్రజలకు మహాశివరాత్రి సందర్భంగా మా కుటుంబం తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను



# శివనామస్మరణతో మార్మోగుతున్న శివాలయాలు
## ఘనంగా కళ్యాణ మహోత్సవాలు

**సిరివెళ్లఫిబ్రవరి 26 పల్లె వెలుగు** మహాశివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడుగ్రామంలోని శ్రీ గంగా పార్వతి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం తో పాటు గ్రామాలలో ఉన్న దేవాలయాల్లో బుధవారం ఉదయం ఐదు గంటల నుండి శివాభిషేకాలు శివనామస్మరణతో శివాలయాలు భక్తులతో మారుమోగుతున్నాయి శివరాత్రి పండుగ ఉత్సవ కార్యక్రమాలనుదేవాదాయ ధర్మాదాయ వారి ఆధ్వర్యంలో ఘనంగా పండుగ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయాల అర్చకులు శివప్రసాద్ శర్మ, కోటపాడు శ్రీనివాసుల స్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటపాడుగ్రామంలోని శ్రీ గంగా పార్వతీ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణంలో గ్రామంలోని గ్రామప్రజలు భక్తాదులు కళ్యాణ మహోత్సవాలో పాల్గొన్నారు. అనంతరము భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు ప్రజలు పాల్గొన్నారు. మరియు తిరుపతి అర్చక స్వామి మురళీకృష? వేద పండితులు పాల్గొన్నారు.

